ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 27 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 129 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హైదరాబాద్‌లో బోనాల పండగ

రెండ్రోజుల పాటు వైన్ షాపుల మూత



# స్థానిక ఎన్నికల కసరత్తు

త్వరగా పూర్తి చేసేలా కార్యాచరణకు సిద్ధం

స్థానిక ఎన్నికలపై అధికారులతో సమీక్ష

త్వరలోనే వివరాలు వెల్లడించనున్న ప్రభుత్వం

**హైదరాబాద్,జూలై26(అక్షరం న్యూస్):**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియడం, బడ్జెట్ సమావేశాలు కూడా ముగింపునకు రానుండడంతో ఒకటి రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. దీనికితోడు వాతావరణం కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. దీంతో ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడే ఎన్నికల్లో లబ్ది పొందాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వచ్చే నెలలో అంటే ..మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుందని తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల






## సైనికుల త్యాగాలను దేశం

# మరవదు

ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం

కార్గిల్ అమరులకు ప్రధాని మోదీ నివాళి

పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు

షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం



# పంపులు మీరు ఆన్ చేస్తారా.. మమ్ములను చేయమంటారా?

అసెంబ్లీ ముగిసేలోగా కాళేశ్వరం పంపులు ఆన్ చేయండి

లేకుంటే రైతులతో వచ్చి మేమే ఆన్ చేస్తాం


కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు

రోజుకు 2 టిఎంసిలు ఎత్తి పోసే అవకాశం

ప్రాజెక్టులను నీటితో నింపితే కరువుండదు

బిఆర్‌ఎస్ బృందంతో కలసి పంపుహౌజుల పరిశీలన

**హైదరాబాద్,జూలై26(అక్షరం న్యూస్):**
వచ్చే నెల 2వ తేదీలోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు.



# ఎల్ఆర్ఎస్ అమలుకు జిల్లాల వారీగా బృందాలు

## అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశాలు

**హైదరాబాద్,జూలై26(అక్షరం న్యూస్):**
లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్)అమలు కోసం కొత్త జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలుపై సచివాయలంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల, శాఖల ముఖ్యకార్యదర్శులు నవీన్ మిత్తల్, జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




## కవిత జ్యుడీషియల్ కస్టడీ 31 వరకు

# పొడిగింపు



## ధరణి సమస్యలపై లోతుగా

# అధ్యయనం

భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా నిర్ణయం

ప్రజాభిప్రాయంతో పాటు...అఖిలపక్షంలో చర్చ

అసెంబ్లీలోనూ చర్చించిన తరవాత మార్పులు

అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష




## కాళేశ్వరం వ్యయం

# అడ్డగోలుగా పెంచారు

మేడిగడ్డ పంపింగ్‌తో భారీ నష్టం జరిగే ప్రమాదం

పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు

కొట్టుకుపోతే భద్రాచలం సహా 44 గ్రామాలు మునక

రూ.94 వేల కోట్లు ఖర్చుతో కేవలం 93 వేల ఎకరాల ఆయకట్టు

చేసిన తప్పిదాలకు కెసిఆర్, కెటిఆర్‌లు క్షమాపణలు చెప్పాలి

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్

**హైదరాబాద్,జూలై26(అక్షరం న్యూస్):**
కమీషన్లకు కక్కుర్తిపడి కెసిఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారని అన్నారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం



# పంపులు మీరు ఆన్ చేస్తారా.. మమ్ములను చేయమంటారా?

కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే తలంపుతో పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మి పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు. 'దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థ్యం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వరం దగ్గర గోదవారి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని అన్నారు. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దామని అన్నారు. నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయి. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్లు నింపొచ్చు. మిడ్‌మానేరు గత

ఐదారేండ్లు నిండుగా ఉంది. ఇప్పుడు ఎడారిగా మారింది. పంప్‌హౌస్‌లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నది. ప్రజలకు ఈ విషయాలన్నీ అర్థమైపోయినయి. రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేస్తం. కాళేశ్వరంలో పరిధిలో రిజర్వాయర్లలో నీటిని నింపడానికి ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం. సర్కార్ స్పందించకపోతే 50 వేల రైతులతో తామే పంపులు ఆన్ చేస్తం. తెలంగాణ బీడు భూములకు నీళ్లు అందిస్తం. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీలో నిలదీస్తం. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను



ఇబ్బందులు పెట్టొద్దు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ప్రపంచమంతా గుర్తించింది. ఎందరో మేధావులు కాళేశ్వరం గొప్పతనాన్ని ప్రశంసించారు. చిన్న సమస్య తలెత్తితే ప్రాజెక్టుపై విషప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని అద్భుతమైన ప్రాజెక్టును నిర్మించాం. అన్నారం, సుందిళ్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసింది. గ్రౌడింగ్ అనేది నిరంతరం పక్రియ, 2020లోనూ చేశామని ఇంజినీర్లు చెప్పారు. రైతుల మీద కాంగ్రెస్ రాజకీయాలు బంద్ చేయాలి. కేసీఆర్ ఇంతగొప్ప ప్రాజెక్టును నిర్మిస్తే వాడుకునే తెలివి కాంగ్రెస్‌కు లేదు.' అని కేటీఆర్ విమర్శించారు. న్నెపల్లిలో నీటి లభ్యత ఎక్కువ అని కేసీఆర్ గుర్తించారని, అందుకే అక్కడ పంప్ హౌస్ కట్టారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సమైక్య పాలకులు ప్రాణహిత కలిసిన తర్వాత గోదావరిపై ఎక్కడా ప్రాజెక్టు కట్టలేదని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో చిన్న లోపం.. ప్రపంచంలో ఎక్కడైనా జరుగుతాయన్నారు. ఆ చిన్న లోపాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నర వేల క్యూసెక్కుల నీళ్లు వస్తే ఒక మోటర్ ఆన్ చేయొచ్చని తెలిపారు. నీటిని ఎత్తిపోస్తే చివరి సూర్యాపేట, డోర్నకల్ వరకు నీళ్లు అందించవచ్చని చెప్పారు. కేసీఆర్‌ను బద్నాం చేసి బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అన్ని ÷ర్ అయ్యారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే నీటి ఎత్తిపోతను ఆపారని ఆరోపించారు. ఎల్ఎండీ, మిడ్ మానేరులో టీఎంసీలకు పైగా నీళ్లుండేవని, ఇప్పుడు అసలు నీటి జాడే లేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాళేశ్వరం నుంచి ప్రభుత్వం వెంటనే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ వెంట సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### ధరణి సమస్యలపై లోతుగా

# అధ్యయనం

హైదరాబాద్,జూలై26(అక్షరం న్యూస్):
ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయడం ద్వారా శాశ్వత పరిష్కారం దక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, సవరణలపై కొత్త సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని, అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణిపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ధరణి సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై చర్చించిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ధరణిపై కీలకంగా చర్చించిన ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కసరత్తు

షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నం దున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు. ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని అధికారులను సీఎం ప్రశ్నించారు. కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

# వ్యవసాయరంగానికి పెద్దపీట వేసాం

### బడ్జెట్‌లో 72 వేల కోట్లు కేటాయించాం
### హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లా చేస్తామన్నావ్
### మూసీలో ఈతకొట్టేలా చేస్తానని ప్రగల్భాలు పలికావు
### గప్పాలు కొట్టే చరిత్ర నీదే అంటూ మంత్రి జూపల్లి విమర్శలు

హైదరాబాద్,జూలై26: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా ట్రాష్.. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని.. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... 2023లో రెండు లక్షల తొంభై వేల కోట్లు ఖర్చు చేసినట్టు కేసీఆర్ ప్రజలకు చూపించారని.. ఆదాయాన్ని ఎక్కువగా చూపించి ప్రజలను మోసం చేసినప్పుడు.. అది గ్యాస్, ట్రాష్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ బడ్జెట్‌లో 25 శాతం వ్యవసాయానికి ఖర్చుపెడితే.. 15 శాతం గత ప్రభుత్వం అప్పులు తీర్చడంలోనే సరిపోతుందని తెలిపారు.కేసీఆర్ అమల్లోకి తెచ్చిన రైతు బంధుని రైతు భరోసాగా మార్చి కొనసాగించామన్నారు. రైతు పండించిన ధాన్యానికి అదనంగా 500 రూపాయిలు బోనస్ ఇచ్చామన్నారు. ఏడు నెలలకే తాము 30,000 కోట్ల అప్పు తెచ్చామని కేసీఆర్ మాట్లాడుతున్నారని.. తాము తెచ్చిన అప్పు బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతుం దంటూ వ్యాఖ్యలు చేశారు. 'అసెంబ్లీకి కేసీఆర్ ఇన్నిరోజులు ఎందుకు రాలేదు? అంత గర్వమా? కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డిది చిన్న వయసు కాబట్టి ఆయన ముందు అసెంబ్లీలో కూర్చోవడానికి కేసీఆర్‌కు చిన్న చూపా?' ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరు గ్యారంటీలు కూడా ఒక్కొక్కొటిగా అమలు చేస్తున్నప్పటికీ కేసీఆర్ తమపై విమర్శలు చేస్తూన్నారని మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేసీఆర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని జగ్గారెడ్డి విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో నిన్నటి బ్జడెట్ ఉందన్నారు.



కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బ్జడెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కేసీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. 'నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు' అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. 'నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్' అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు.

## హైదరాబాద్‌లో బోనాల పండగ

హైదరాబాద్,జూలై26(అక్షరం న్యూస్):
హైదరాబాద్ నగరంలో ఆది, సోమవారాల్లో వైన్స్ షాపులు బంద్ కానున్నాయి. మహంకాళీ బోనాల పండుగ ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్ లు, స్టార్ హోటళ్లు, రెస్టారెంట్ లతో సహా అన్ని వైన్స్ షాపులు మూసివేయబడతాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఎల్లుండి జూలై 28 ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు వైన్స్ షాపులన్నీ మూసివేయబడతాయి. సౌత్ ఈస్ట్ జోన్‌లో చాంద్రాయణగుట్ట , బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 6 గంటలనుంచి 24 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయ బడతాయి. సౌత్ జోన్‌లో చార్మినార్, కమాటిపుర, హుస్సేనీ ఆలం, ఫలక్‌నుమా, మొఘల్‌పురా, చైటినాక, షాలి బండ , మీర్‌చౌక్ ప్రాంతాల్లో జూలై 28 ఉదయం 6 గంటలనుంచి రెండు రోజుల పాటు కల్లు, వైన్ షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లను , క్లబ్బులు , మద్యం విక్రయించే లేదా అందించే ఇతర సంస్థలు మూసివేయబడతాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



### కాళేశ్వరం వ్యయం

# అడ్డగోలుగా పెంచారు

అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ÷ల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని, అందుకు ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమిషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని.. .కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు కేసు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తప్పులు చేసినందుకు ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

### సైనికుల త్యాగాలను దేశం

# మరవదు

లలద్దాఖ్,జూలై26: దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్దానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుం టున్నారని తెలిపారు. మౌళిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం.. లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందుతోందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.

## కవిత జ్యుడీషియల్ కస్టడీ 31 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ,జూలై26: ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వారు దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వీరి రిమాండ్‌ను ఈ నెల 31 వరకు పొడిగించింది. మరోవైపు సీబీఐ దాఖలు చేసిన కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కావేరీ బవేజా గురువారం రాత్రి రిమాండ్‌ను ఆగస్టు 8 వరకు పొడిగించారు. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు.కవితపై చార్జిషీటులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మద్యం పాలసీ రూపకల్పనలో ప్రధాన సూత్రధారి కవిత అని సీబీఐ పేర్కొంది. మద్యం వ్యాపారులకు అనుకూలంగా మద్యం పాలసీ తయారీ? అందుకు సౌత్ గ్రూప్ నుంచి పెద్ద ఎత్తున విరాళాలు అందాయి. రూ. 100 కోట్ల ముడుపులు సేకరించి విజయ్ నాయర్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరడంలో కవిత సూత్రధారి అని సీబీఐ చెబుతోంది. కవిత కోసం బుచ్చిబాబు, అభిషేక్ బోయిన్ పల్లి, అరుణ్ పి÷-లళ్లై, అశోక్ కౌశిక్ పనిచేశారని సీబీఐ చెబుతోంది. మద్యం వ్యాపారంలో భాగస్వామ్యం కోసం కవితకు మాగుంట రాఘవ, వెనక శరత్‌రెడ్డి డబ్బులు సమకూర్చినట్లు సమాచారం. మద్యం వ్యాపారం పేరుతో వసూలు చేసిన సొమ్మును హవాలా ద్వారా గోవా ఎన్నికల్లో ఖర్చు చేసినట్లు సీబీఐ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇక లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కవితను దర్యాప్తు సంస్థ ఏప్రిల్ 11న అరెస్టు చేసింది. మూడు రోజుల సీబీఐ కస్టడీ అనంతరం ఏప్రిల్ 15 నుంచి జుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తీహార్ జైలులో ఉన్నారు.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. జూలై 1న ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.

# బురద మయం అయిన రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన



**చొప్పదండి/ కరీంనగర్,జులై 26 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా, రోడ్డు ఇరువైపులా బురద మయం అవ్వడం తో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో వరీ నాటు వేసి నిరసన తెలిపినారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బీజేపి పార్టీ పక్షాన మహ ధర్నా నిర్వహిస్తే కమిషనర్ కాంట్రాక్టర్ తో తుతు మంత్రంగా మోరం పోసి వదిలేశారే తప్ప సమస్యకు పరిష్కారం చూపలేదని ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులు గుర్తించి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పుర్తి చేయాలనీ లేని యెడల రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ,పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్ , మంద శ్రీరామ్, జీట్టా కుమార్,మోర్చ అద్యక్షులు అనుకరి సాయి కృష్ణ, వడ్లురీ సుధకర్, చల్ల అనుష్,సిరిపురం గంగారాం,అనుమాండ్ల రాజశేఖర్, ఎలిగేటి వికాస్, అనుమడ్ల కొటేష్,రాజు, స్వర్గం కళ్యాణ్ , పవన్, గంగు సంపత్, దండే మహేశ్, బోడిగే శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం



**చొప్పదండి /కరీంనగర్, జులై 26 (అక్షరం న్యూస్ )**

శుక్రవారం రోజున చొప్పదండి పట్టణం లో బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్యక్షతన బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశము నిర్వహించారు.బిజెపి జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణం లో నెలకొన్న సమస్యలపై రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తుందని అన్నారు. బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలందరూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పని చేసి ఎన్నికలో అత్యధిక సీట్లు గెలిపించుకోవాలని కోరారు. మీ గెలుపు కోసం మేమందరం మీ వెంటనే ఉంటామని అన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ రాబోయే మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంకల్పించి, తగు సూచనలు పంపించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ,పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్ , మంద శ్రీరామ్, జీట్టా కుమార్,మోర్చ అద్యక్షులు అనుకరి సాయి కృష్ణ, వడ్లురీ సుధకర్, చల్ల అనుష్,సిరిపురం గంగారాం,అనుమాండ్ల రాజశేఖర్, ఎలిగేటి వికాస్, అనుమడ్ల కొటేష్,రాజు, స్వర్గం కళ్యాణ్ , పవన్, గంగు సంపత్, దండే మహేశ్, బోడిగే శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హార్ట్ సర్జరీకి ఆర్థిక సహాయం చేసిన లయన్స్ క్లబ్



**చొప్పదండి /కరీంనగర్, జులై 26 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం భూపాల పట్నం గ్రామానికి చెందిన మాచర్ల అనిల్ కూతురు మాన్సీ(6 సంవత్సరాలు) కి అపోలో హాస్పిటల్ హైద్రాబాద్ లొ ఓపెన్ హార్ట్ సర్జరీ కొరకు వారు ఆర్థికంగా వెనుకబడిన సందర్భంగా వారి కి లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సభ్యులు, లీడర్స్ స్పందించారు. లయన్స్ క్లబ్ వారు దాతల సహకారంతో 14,000 రూపాయలు సేకరించి సర్జరీ నిమిత్తం హైదరాబాద్ లో శుక్రవారం రోజు వారి తండ్రి మాచర్ల అనిల్ కి అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా 320జి జిల్లా ఉప గవర్నర్ మోర భద్రేశం,రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్,లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి నరేష్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ లు పాల్గొన్నారు.

# రాంనగర్ అంగన్వాడీ సెంటర్ లో శుక్రవారం సభ కార్యక్రమం

**చొప్పదండి/ కరీంనగర్, జులై 26 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని 14 వ వార్డు పరిధిలోని రాంనగర్ లోని అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం రోజున శుక్రవారం సభ కార్యక్రమం ని నిర్వహించారు. ఈయొక్క శుక్రవారం సభ కార్యక్రమం లో ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లి దండ్రులకు పిల్లల యొక్క బరువు, ఎత్తు గురించి తెలిపినారు.గర్భిణీ స్రీలను, బాలింతలను అంగన్వాడీ కేంద్రం లోనే తిని వెళ్లాలని వారికీ చెప్పారు.ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడీ కేంద్రం లోనే తీపించుకోవాలని తల్లులకి చెప్పారు.ఈ కార్యక్రమములో 14 వ వార్డు ఆఫీసర్ పీ. సాగర్,ఆర్పీ ఎస్. పద్మ,ఆశా కార్యకర్త ఎం. లావణ్య, అంగన్వాడీ టీచర్ మళ్ళీశ్వరి, కే. రమ్య, టీ. దీపిక, టీ. లక్ష్మి, డీ. మాధురి లు పాల్గొన్నారు.




# కొలిమికుంట అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ కార్యక్రమం



**చొప్పదండి/ కరీంనగర్,జులై 26 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం కొలిమిగుంట ఒకటవ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం రోజున శుక్రవారం సభ కార్యక్రమం ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమం కి గ్రామ పంచాయతీ సెక్రటరీ లీలాదేవి, ఆశ వర్కర్,తల్లులు గర్భవతులు పాల్గొన్నారు. గర్భిణీలు తీసుకుని ఆహారం జాగ్రత్తగా గురించి గర్భిణీ లకు చెప్పారు.ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లి దండ్రులకు పిల్లల యొక్క బరువు, ఎత్తు గురించి తెలిపినారు.గర్భిణీ స్రీలను, బాలింతలను అంగన్వాడీ కేంద్రం లోనే తిని వెళ్లాలని వారికీ చెప్పారు.ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడీ కేంద్రం లోనే తీపించుకోవాలని తల్లులకి చెప్పారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ మళ్ళీశ్వరి, పిల్లల తల్లులు, అంగన్వాడీ పిల్లలు వున్నారు.

# అంగన్వాడీ కేంద్రం లో పిల్లలు ప్రతి నెలా బరువు లెక్కించుకోవాలి

## -అంగన్వాడీ టీచర్ పీ. కోమల




**చొప్పదండి/ కరీంనగర్, జులై 26 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని గౌడ సంఘం దగ్గర లో గల అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం రోజున శుక్రవారం సభ కార్యక్రమం ని నిర్వహించారు. ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడీ కేంద్రం లోనే తీపించుకోవాలని తల్లులకి చెప్పారు.ఈ కార్యక్రమం లో స్థానిక వార్డు ఆఫీసర్, అంగన్వాడీ టీచర్ పీ. కోమల, పిల్లల తల్లులు, ఆశా కార్యకర్త లు వున్నారు.

# గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ ప్రోగ్రాం



**చొప్పదండి/ కరీంనగర్, జులై 26 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని గాంధీ నగర్ లోని అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం రోజున శుక్రవారం సభ కార్యక్రమం ని నిర్వహించారు. ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడీ కేంద్రం లోనే తీపించుకోవాలని తల్లులకి చెప్పారు.ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లి దండ్రులకు పిల్లల యొక్క బరువు, ఎత్తు గురించి తెలిపినారు.గర్భిణీ స్రీలను, బాలింతలను అంగన్వాడీ కేంద్రం లోనే తిని వెళ్లాలని వారికీ చెప్పారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ దేవమణి, వార్డు ఆఫీసర్,ఆశా కార్యకర్త, పిల్లల తల్లులు వున్నారు.

## ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆసిపాష ఎంఏ మాలిక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి మరియు మంత్రుల , ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**జ్యోతి నగర్ జులై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఈరోజు స్థానిక తెలంగాణ 2024 మరియు 25 వార్షిక బడ్జెట్ లో భాగంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మైనార్టీ శాఖ కు 3,003 కోట్లు ప్రవేశపెట్టిన సందర్భంగా లిఎన్ టి పి సి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ మాలిక్ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఐటీ శాఖ మంత్రివర్యులు మంథని శాసనసభ్యులు దుద్దుల శ్రీధర్ బాబు రామగుండం శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ కిలి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారుతెలంగాణ రాష్ట్రం 2024 మరియు 25 వార్షిక బడ్జెట్ లో భాగంగా నిన్న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మైనార్టీ శాఖకు 3000,3 కోట్లు మైనార్టీ శాఖకు ప్రవేశపెట్టినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవనీయులు పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి ఐటీ శాఖ మంత్రివర్యులు, దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి లిఅదేవిధంగా రామగుండం ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పెద్దలు గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాగూర్ కి రామగుండం నియోజకవర్గ మైనార్టీ ప్రజల తరపునుండి ధన్యవాదాలు తెలియజేశారులిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ అమర వీర జవాన్లకు ఘన నివాళులు







**జ్యోతి నగర్ జులై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పెద్దపెల్లి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధం లో పోరాడి వీర మరణం పొందిన అమర జవాన్లకు ఘన నివాళులు అర్పిస్తూ ఈరోజు ప్రధాన చౌరస్తాలో కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన అమర జవాన్లకు ఘన నివాళులు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ పాల్గొని క్యాండిల్ లతో అమర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ సైనికులు. సంఘం అధ్యక్షులు గంగరాజు, ఇ.శ్రీనివాస్, భాస్కర్ ,తిరుమల్ రెడ్డి, శంకర్రావు,సలావుద్దీన్, వై రాజమౌళి,లక్ష్మణ్ సింగ్ ఠాగూర్ ,మొగిలి, శ్రీ పాల్. ఎం శ్రీనివాస్ చారి, మహేందర్, శ్రీనుబాబు, అశోక్, శ్యాం కుమార్ ,బి రమేష్, శంకర్ , వెంకటేశ్,షేక్ మహబూబ్, ఎస్ కే ప్రసాద్, వాసుదేవ్, సాజిపాల్, కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వల సంజీవ్ దొంత శ్రీనివాస్ ముస్తఫా పెద్దెల్లి తేజస్విని కొమ్ము వేణు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలువ లింగస్వామి దూళికట్ట సతీష్ సింహాచలం రత్నాకర్ కొప్పుల శంకర్ అధిక సంఖ్యలో మాజీ సైనికులు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ ల్ కాంట్రాక్టర్ కార్మికులు సమస్యల పరిష్కారం లో కక్ష సాధింపు ధోరణి విడనాడాలి.

### ఏఎల్‌సికి ఐఎఫ్‌టియు ఫిర్యాదు



**జ్యోతి నగర్ జులై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వద్ద ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం, కాంట్రాక్టర్, యూనియన్ ప్రతినిధుల మధ్య కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి వివరించడం జరిగిందని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ తెలిపారు.

ఇప్పటికి ఐదుసార్లు చర్చలు జరిగినప్పటికీ కాంట్రాక్టర్స్ మరియు ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం మొండిగా వ్యవహరించడం వలన సమస్యల పరిష్కారానికి ఏలాంటి పురోగతి లేనందున చర్చలు వాయిదా పడ్డాయి.ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కారం లో మొండితనం విడనాడి కార్మికులకు తగిన న్యాయం చేయాలని లేనియెడల జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు ఆర్.ఎఫ్.సి.ఎల్ యాజమాన్యం మరియు కాంట్రాక్టరే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

శుక్రవారం హైదరాబాద్ ఏ ఎల్ సి వద్ద జరిగిన చర్చలలో లిపెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐఎఫ్టియు) ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్, .ఆర్ ఎఫ్ సి ఎల్ బ్రాంచ్ నాయకులు తిప్పని రాంకీ , కే రూపేష్,మానుక మధుకర్, పయ్యావుల శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయలో ముందస్తు బోనాల పండుగ సంబరాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 26 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ ( నాగేపల్లి ) గ్రామంలోని కాకతీయ హై స్కూల్ లో శుక్రవారం ముందస్తు బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలో పాల్గొని పాఠశాల ఆవరణంలో ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రావుల కుమార్, ఉపాధ్యాయులు రమేష్,మల్లేష్, కృష్ణమూర్తి,మమత, రజిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు తప్పవు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 26:**

నిషేదిత పొగాకు ఉత్పత్తులయిన గుట్కా, అంబర్ ప్యాకెట్ల కోసం మండలంలోని టోల్-ప్లాజాస మిపంలో ఉన్న వెంకటాయపాలెం వద్ద కిరాణం దుకాణాలలో పోలీసులు శుక్రవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో నూనెముంతల సరిత కిరాణం దుకాణంలో రూ.1500 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు



## తోటి వికలాంగురాలుపై అభిమానం చాటుకున్న మరో వికలాంగుడు నరేష్....!

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన (ఆర్టిస్ట్- సోషల్-ఆక్టివిటీస్) డాక్టర్ పద్మావతి అక్కపై అభిమానం చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్..





**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 26 (అక్షరం న్యూస్):**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన వికలాంగుడు ఓదెల నరేష్ వేములవాడ పట్టణంలో గత పది సంవత్సరాలుగా ఒక అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు శుక్రవారం రోజున వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన సోషల్ ఆక్టివిటీస్ డాక్టర్ పద్మావతి అక్కపై అభిమానంతో వారి వెంట ఉండి దర్శనం అనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో స్వామివారి వస్త్రంతో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్ వికలాంగురాలైన డాక్టర్ పద్మావతి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉండాలని మనస్ఫూర్తిగా వేములవాడ రాజన్న ను కోరుకున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్ డాక్టర్ పద్మావతి వెంట స్వప్న, హేమలత,శ్రీ విద్య, మమత,నగేష్,లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు...

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య జన్మదిన వేడుకలు

కొత్తగూడ లో ఘనంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు



**మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ జూలై 26 (అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య... మంత్రి కుమారుడు కుంజా సూర్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల యూత్ కాంగ్రెస్ శ్రేణులు...మంత్రి సీతక్క కుమారుడు కుంజ సూర్య పుట్టినరోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వృద్ధులకు మరియు వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ కొత్తగూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి యూత్ ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్ యూత్ ప్రధాన కార్యదర్శి గొందిరాజు ,సిరిగిరి సురేష్, ఎండి ఇమ్రాన్ కంగాల నాగరాజు ప్రదీప్ ,జిలాని ,గణేష్ , ఉడుగుల సునీల్, ఉప్పల రాజేష్ లు వేడుకల్లో పాల్గొన్నారు

## లంచం తీసుకుంటూ పట్టబడ్డ అధికారులు

వరంగల్,జూలై26(ఆర్ఎన్ఎ): వివిధ ప్రాంతాల్లో లంచం తీసుకుంటూ ఇద్దరు ప్రభుత్వాధికారులు ఎసిబికి పట్టుబడ్డారు. హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన లడె రాజేశ్వర్‌రావు పేరిట ఉన్న 1,173 చదరపు గజాల స్థలం ఉంది. దాన్ని నాలుగు భాగాలుగా గిఫ్ట్ డీడ్ చేసుకునేందుకు ఆయన కుమారులు శ్రీనివాస్, శ్రీకాంత్‌లు స్థానిక దస్తావేజు లేఖరి బొట్ల నరేశ్ ద్వారా పరకాల సబ్‌రిజిస్ట్రార్ సునీతను కలవగా రూ.80 వేల లంచం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. దీంతో శ్రీనివాస్ ఈ నెల 22న హనుమకొండ ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం గురువారం శ్రీనివాస్, శ్రీకాంత్‌లు రూ.80 వేలను మధ్యవర్తి నరేశ్‌కు ఇవ్వగా అక్కడే కాపు కాసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నిందితులిద్దరినీ అరెస్టు చేశామని శుక్రవారం హనుమకొండ ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని అనిశా డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ ఎస్సై లంచం
తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డాడు. ఖమ్మం అనిశా డీఎస్పీ వై.రమేష్ కథనం ప్రకారం.. పాల్వంచ బొల్లోరిగూడేనికి చెందిన శీరపు శ్రావణి వద్ద అదే ప్రాంతానికి చెందిన బాలసాని గణెళిశ్ గౌడ్ రూ.30 లక్షల అప్పు తీసుకున్నాడు. ఆ అప్పు తీర్చకుండా గణెళిశ్, అతని కుటుంబీకులు బెదిరిస్తున్నారని శ్రావణి పాల్వంచ పట్టణ ఎస్సై బాణాల రాముకు ఫిర్యాదు చేయగా ఈ నెల 12న ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఛార్జిషీట్ దాఖలుకు రూ.20 వేల లంచం అడిగాడు. కేసు పరిష్కారం అయ్యాక మరికొంత ముట్టజెప్పాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితురాలు అనిశాకు ఫిర్యాదు చేశారు. శ్రావణి తరఫు న్యాయవాది నుంచి ఎస్సై రాము గురువారం మధ్యాహ్నం రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా కాపు కాసిన అనిశా అధికారులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## జీవో 317 వల్ల నష్టపోయిన ఉద్యోగులను గుర్తించండి

హైదరాబాద్,జూలై26: జీవో 317 వల్ల నష్టపోయిన ఉద్యోగులను గుర్తించి వారి వివరాలను వీలైనంత త్వరగా ఇవ్వాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. జీవో 317పై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సభ్యులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తాజాగా మరికొన్ని శాఖల నివేదికలు సమర్పించగా.. మరిన్ని విభాగాల నుంచి పూర్తి వివరాలు అందలేదని కేబినెట్ సబ్ కమిటీ తెలిపింది. వెబ్‌సైట్ ద్వారా అందిన దరఖాస్తుల్లో సుమారు 30 నుంచి 40శాతం పునరావృతమైనట్టు కమిటీ గుర్తించింది. అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను ఉపయోగించుకొని కొందరు సొంత జిల్లాలకు వెళ్లేందుకు తప్పుడు ప్రయత్నాలు చేస్తున్నట్టు అధికారులు కమిటీ దృష్టికి తెచ్చారు. నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సబ్ కమిటీ స్పష్టం చేసింది. సమావేశంలో వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 72వేల కోట్లు కేటాయించడం అరుదు

### దేశంలోనే చరిత్ర సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం
### ఇంతగొప్ప బడ్జెట్ ఎప్పుడైనా పెట్టావా కేసిఆర్
### కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మాట్లాడడం లేదో తెలియదా
### కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ,జూలై26: భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ
నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమే నిదర్శనమని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. దక్షిణ తెలంగాణ లోని ప్రాజెక్టుల పూర్తికి పెద్ద ఎత్తున నిధుల కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వె÷-లలెముల, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజె క్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధికి 29 వేల కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బికి 7,315 కోట్ల రూపాయల కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర బ్జడెట్లో రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపించిందని విమర్శించారు. తెలంగాణ నిధులు కేటా యింకపోవడం బీజేపీకి తెలంగాణపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుండి మిషన్ బేరింగ్ ఆగస్ట్10న వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని తెలిపారు.

తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయని అటువైపు అడుగులు పడుతున్నాయనడానికిదే నిదర్శనమని అన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు.
కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే... సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బ్జడెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్ అంతా ట్రాష్. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని దుయ్యబట్టారు. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బ్జడెట్ కాదన్నారు. ఎవరి బ్జడెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బడ్జెట్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర బ్జడెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌పై మాట్లాడని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్‌ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి అన్నారు.

# నేడు నీతి ఆయోగ్ సమావేశం

### ప్రధాని మోడీ అద్యక్షతన భేటీ
### భేటీని బహిష్కరించిన సిఎం రేవంత్




న్యూఢిల్లీ,జూలై26: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారంనాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెలువడింది. అయితే ఈ భేటీని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎపి సిఎం చంద్రబాబు సమావేశం కోసం డిల్లీకి బయలుదేరారు. 'వికసిత్ భారత్‌అ2047' అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించనుంది. వికసిత్ భారత్ అ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం, గ్రామీణ-పట్టణ జనాభా జీవన ప్రమాణాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జీడీపీతో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశిరచుకుంది. 2047 నాటికి ఈ లక్ష్యం సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొలాబొరేటివ్ అప్రోచ్ ఉండేలా నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించి, ఈ విజన్ సాకారానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనుంది. 2023 డిసెంబర్ 27-29
మధ్య జరిగిన 3వ చీఫ్ సెక్రటరీల జాతీయ సదస్సులో చేసిన సిఫారసులపై కూడా నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. నాటి సదస్సులో చర్చకు వచ్చిన సైబర్ సెక్యూరిటీ, ఆస్పిరేషనల్ డిస్టిక్స్ అండ్ బ్లాక్స్ ప్రోగ్రామ్, రోల్ ఆఫ్ స్టేట్, ఎఐ ఇన్ గవర్నెన్స్ అంశాలపై కూడా స్పెషల్ సెషన్స్ నిర్వహించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించే నీతి ఆయోగ్ సమావేశంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, ఎక్స్ అఫీసియో మెంబర్లు, ప్రత్యేక ఆహ్వానితులుగా కేంద్ర మంత్రులు, వైస్ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యులు పాల్గోనున్నారు.

# నిరాశ కలిగించిన కాంగ్రెస్ బడ్జెట్

### దశదిశ లేదన్న మాజీమంత్రి వేముల

నిజామాబాద్,జూలై26: రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పసలేనిదిగా ఉందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వ మొదటి బడ్జెట్ దశ దిశ లేకుండా ఉందని, ఇది తిరోగమన దిశలో నడిపే బడ్జెట్ అని అభివర్ణించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా విమర్శించడం సరికాదన్నారు. పదేళ్లలో అన్నిరంగాలను అభివృద్ధి చేసిన గనత కెసిఆర్‌దని అన్నారు. ఏడాదిలో 2 లక్షలు ఉద్యోగాల ప్రస్తావనే లేదని, ఆరుగ్యారంటీలను పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని నిందించారని, భట్టి 57 వేల కోట్లు అప్పు తెస్తామన్నారని.. చెప్పారు. మహాలక్ష్మి పథకంపై బడ్జెట్ మహా నిరాశ కలిగించిందని, కోటి మంది మహిళలు నెలకు రూ. 2500 కోసం ఎదురుచూస్తున్నారని, ఎనిమిది నెలల్లో మహిళలకు రూ.20వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడ్డదని చెప్పారు. ఆసరా పింఛను రూ. 4 వేలు ఇస్తామని బాండు పేపర్ మీద రాశారని, మరి ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, స్కూటీలు ఇస్తామన్నారని వాటి ప్రస్తావన ఏదని నిలదీశారు. కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రస్తావన కూడా లేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి మొండిచేయి చూపారని, చేనేత కార్మికులకు గుండు సున్నా చూపారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకపోతే రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతున్నదని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తక్కువ మందికి రుణమాఫీ చేసినందుకు సంబురాలు చేసుకోవాలా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి జిల్లాలో ఎక్కువ మంది రైతులకు లబ్ది చేకూరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కేవలం 94వేల 566 మంది రైతులకు రూ.459 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని మండిపడ్డారు. రైతు సంక్షేమం కోసం ప్రపంచంలోనే ఏ రాజకీయ పార్టీ, ఏ రాజకీయ నాయకుడు తలపెట్టని కార్యక్రమాలను కేసీఆర్ చేసి చూపించారని తెలిపారు. 60 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, రైతుబీమా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వానకాలం సీజన్‌కు సంబంధించి ఎకరానికి రూ.7500 చొప్పున రైతుభరోసా ఇవ్వాల్సి ఉండగా రూ.11,250 కోట్లు ఎగ్గొట్టి ఆ డబ్బులతో రుణమాఫీ కింద రూ.6098 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఏదో ఘనకార్యం చేసినట్లుగా గోబెల్స్ ప్రచారాన్ని కాంగ్రెస్ చేస్తుండడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మోసానికి రైతులు సంబురాలు చేసుకోవాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రం మొత్తం రుణమాఫీని 37లక్షల మంది రైతులకు వర్తింపజేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు, లోన్ రీషెడ్యూల్, ఆదాయ పన్ను పేరిట కొర్రీలు పెట్టి 26లక్షల మంది రైతులను ఏరి పారేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు కేవలం 11లక్షల మంది రైతులకు కుదించి రుణమాఫీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలు చేసుకునే రైతు కుటుంబాలు, చిన్న వ్యాపారాలు చేసుకునే రైతులకు కూడా రుణమాఫీ అమలు చేయాలని వేముల డిమాండ్ చేశారు.



## అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్

### తిరుగు ప్రయాణపై స్పష్టత ఇవ్వని నాసా

టెక్సాస్,జూలై26 అమెరికా-భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఇంకా అంతరిక్ష కేంద్రంలోనే ఉన్నారు. ఆమె రాక మరింత ఆలస్యం అవుతున్నది. ఇప్పటికే ఆమె తిరుగుప్రయాణం నెల రోజుల ఆలస్యమైంది. తిరిగి భూమికి వచ్చే బోయింగ్ వ్యోమనౌకలో సమస్యలు తలెత్తడంతో .. ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్‌తో పాటు బుచ్ విల్మోర్ .. స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకున్నారు. అంతరిక్ష కేంద్రానికి వెళ్లి జూన్ మధ్యలోనే తిరిగి రావాల్సిన ఇద్దరు వ్యోమగాలు.. బోయింగ్ వ్యోమనౌకలో థ్రస్టర్ ఫెయిల్యూర్‌తో అక్కడే ఉండిపోయారు. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో.. హీలియం వాయువు లీకవుతున్నట్లు కూడా గుర్తించారు. దీంతో ఆ ఇద్దరు వ్యోమగాములను నాసా అక్కడే ఉంచేసింది. వ్యోమగాములు ఎప్పుడు తిరిగి వస్తారో తెలియదని, ఇంకా ఆ తేదీని నిర్ణయించలేదని నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ తెలిపారు. స్టార్‌లైనర్‌లోనే విల్మోర్, విలియమ్స్‌ను తీసుకురావడం తమ లక్ష్యం అని పేర్కొన్నారు. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో.. బ్యాకప్ ఆప్షన్లను కూడా పరిశీలిస్తున్నట్లు స్టిచ్ వెల్లడించారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా కూడా వ్యోమగాములను వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తోంది. నాసా వద్ద ఎప్పుడూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉంటాయన్నారు. స్టార్‌లైనర్‌లో ఉన్న అయిదు థ్రస్టర్లు విఫలం అయ్యాయని, జూన్ ఆరవ తేదీన స్పేస్‌స్టేషన్‌తో డాకింగ్ సమయంలో ఈ సమస్య వచ్చినట్లు ఇంజినీర్లు చెప్పారు. దీంట్లో నాలుగు థ్రస్టర్లను రీయాక్టివేట్ చేసినట్లు నాసా పేర్కొన్నది. స్టార్‌లైనర్‌లోని థ్రస్టర్లను ఈ వారం చివరలో పరీక్షిస్తామని, మరింత డేటా సేకరించి సమీక్ష నిర్వహించనున్నట్లు బోయింగ్ అధికారి మార్క్ నప్పి తెలిపారు.



# మడగూడెంలో సబ్స్టేషన్ నిర్మాణంకు స్థలం కరువు స్థలం పరిశీలించనున్న ఆర్డీవో



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 26(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని ఏజెన్సీ గ్రామాల్లో నాణ్యమైన కరెంటు అందించడం కోసం ప్రభుత్వం కొత్తగూడ గంగారం మండలాల్లో సబ్స్టేషన్ నిర్మాణాలు చేస్తున్నారు అతి త్వరలోకొత్తగూడ మండలంలో బత్తులపల్లి లో 33 కెవి గంగారం మండలంలో కామారం లో33కెవి కోమట్ల గూడెంలో 33 కె.వి గ్రామాల్లో సబ్ స్టేషన్లు ఏర్పాటు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లో మడగూడెంలో నూతనంగా నిర్మించేందుకు 132. 2%ఎజ% విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ పనులకు స్థలం కరువువిద్యుత్ శాఖ అధికారులు తహసిల్దార్ ను సంప్రదించి స్థలం కావాలని కోరగా సంబంధం లేనట్టు వ్యవహరించినట్లు తెలిసిందిప్రభుత్వ పని కోసం స్థలం సేకరించడంలో అధికారుల జాప్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు ప్రజలందరూ సహకరిస్తే సబ్ స్టేషన్ నిర్మాణ పనులు తొందర జరుగుతాయని నాణ్యమైన కరెంటు అందిస్తామని విద్యుత్ శాఖ అధికారులుఅంటున్నారు

# కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి



తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లి వీరగాని శశి కుమార్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 26(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని తెలంగాణ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరగాని శశి కుమార్ గౌడ్ శుక్రవారం గంగారం మండల కేంద్రం నుండి ఒక ప్రక టనలో తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కేవలం 68 కోట్లు నీరాకు 25 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గారు కాటమయ్య రక్షణ కవచం ఆవిష్కరణ సభలో కల్లుగీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మొకులు ఇస్తామని చెప్పారు. రెండు లక్షల 50 వేల మంది సభ్యత్వం కలిగి ఉన్న వారిలో లక్ష మందికి ఇచ్చిన 90 కోట్లు అవసరం పడతాయి నక్లెస్ రోడ్ లో ఉన్న నీరా కేఫ్ కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటుచేసిన మిషనరీ కి మరియు దీనిని అన్ని జిల్లాలకు విస్తరించడానికి కనీసం 100 కోట్ల బడ్జెట్ రుణాలు తదితర సంక్షేమం కోసం తగిన బడ్జెట్ అందుకని ప్రభుత్వం పునాలోచించి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి రాష్ట్రవ్యాప్తంగా చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు 5000 వేల కోట్లు కేటాయించాలని గత అనేక సంవత్సరాలుగా కల్లుగీత కార్మిక సంఘలు మరియు గౌడ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ ప్రభుత్వమైనా కనీసం 500 కోట్లు కేటాయిస్తుందని ఆశతో ఎదురు చూశాం. కానీ నిరాశ మిగిల్చింది అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల బడ్జెట్ కాదు కేవలం కాంగ్రెస్ బడ్జెట్



సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

పెద్దపల్లి టౌన్ జూలై 26 అక్షరం న్యూస్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ప్రజలకు అన్యాయం జరిగిందని కేవలం కాంగ్రెస్ నాయకులకు లబ్ధి చేకూరే బడ్జెట్ మాత్రమే అని అన్నారు పెద్దపల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలో పెద్దపల్లికి తీవ్ర అన్యాయం జరిగిందని పెద్దపల్లి బిజెపి పట్టణ శాఖ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింది అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్నా బస్సు డిపో గురించి నిన్న జరిగిన తెలంగాణ బడ్జెట్లో ప్రస్తావన లేదని వర్ష కాలం మొదలై సిజనల్ వ్యాధులు విస్తురిస్తున్న వాటి నివారణ అసలు ప్రస్తావన చేయలేదని అన్నారు అలాగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో వారి మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీలు నిరుద్యోగ భృతి చేయుత పెన్షన్ల పెంపు బాలికలకు స్కూటీలు కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం ప్రస్తావన లేదని అందుకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ తగలబెట్టడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ పోల్సాని సంపత్ రావు కౌన్సిలర్ మహంత ఎర్రోళ్ల శ్రీకాంత్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెంజర్ల రాకేష్ వేల్పుల రమేష్ గుడ్ల సతీష్ పిట్ట వినయ్ ఉమేష్ కుక్క వంశీ గాధాసి సతీష్ శ్రీధర్ కుమార్ సోడాబాబు పోగుల రాజు ఉదయ్ వేణు మహేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్...!



**ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట.**

**మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 26 (అక్షరం న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ సబండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్ గా తెలంగాణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ శుక్రవారం వట్టెములలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్లో విద్యా వైద్య వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూనే విద్యుత్ సంక్షేమ ఐటీ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ అని గతంలో బీసీలకు కేవలం రూ.4,000 కోట్లు కేటాయించి ఒక్క పైసా ఖర్చు చేయని బిఆర్ఎస్ సర్కార్ ను చూసామని అలాగే ఎస్టి ఎస్సి సంక్షేమానికి పెద్దపీట వేసిందని రైతన్నలు సల్లగా ఉంటేనే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని, నమ్మిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఏకంగా 72 వేల కోట్లు కేటాయించడం శుభ పరిణామం అని వ్యవసాయ అనుబంధమైన నీటిపారుదలకు 26 వేల కోట్లు కలుపుకుంటే దాదాపు లక్ష కోట్లు అన్నదాతల కోసమే కేటాయించాలని వారన్నారు. రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసావ్ వారికి బోనస్ సబ్సిడీ విత్తనాలు పరికరాలు రైతు బీమా తోఅదనంగా పంట బీమా కూడా ప్రభుత్వ భరిస్తుందని, గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి పథకాలకు ప్రత్యేక కేటాయింపులు చేస్తూనే ఉపాధి కూలీలకు ఏటా 12 వేల ఆర్థిక సహాయం ప్రకటించారని తెలిపారు. అలాగే నూతన గృహ నిర్మాణం కొరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించబోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం బడ్జెట్ అంకెలు మాత్రమే కనబడ్డాయని, కానీ కేటాయింపు ఏమాత్రం చేయలేదని సొంత వాళ్లకు పళ్లెంలో వడ్డించి ఇతరుల చేతిలో ప్రసాదం మాదిరిగా ఇస్తూ వివక్ష చూపించిందని ఎద్దేవా చేశారన్నారు మొత్తానికి ప్రజా ప్రభుత్వము అంటే ప్రజా ఆమోదిత నిర్ణయాలు కేటాయింపులు చేసే అమ్మలాంటి కాంగ్రెస్ తోనే సాధ్యమని, మరోసారి నిరుపితమైందని జన రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్ తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్తున్న మేనేజర్ కు సన్మానం




రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 25 అక్షరం న్యూస్:

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సెంటినరి కాలనీలోని (రత్నాపూర్) కరీంనగర్ జిల్లా కోపరేటివ్ సెంటర్ బ్యాంక్ (కేడీసీసీ) బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్ రామకృష్ణ బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారిని శుక్రవారం ఘనంగా సన్మానించిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ . గత కొంతకాలంగా బ్యాంక్ మేనేజర్ గా సేవలందించి ఎంతోమంది మన్నలను పొందారని వారు గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో వేల్పుల కుమార్,నామని కొమరయ్య పాల్గొన్నారు.

# రాజన్న ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించాలి...!

**బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన.**





రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై – 26 (అక్షరం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణలోని అతి పెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంపై శుక్రవారం

బీజేపీ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ పాలనలో ఇదే దేవాలయం వద్ద వందలాది కార్యకర్తలతో ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వేములవాడ దేవాలయ అభివృద్ధికి ఏటా 100 కోట్లు కేటాయించాలని వందలాది మంది కార్యకర్తలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఇచ్చిన హామీలను, చేసిన వాగ్దానాలను మరచి తెలంగాణ బడ్జెట్ కేటాయింపులలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం వారి అసమర్ధపాలకు నిదర్శనం అని మండిపడ్డారు. తెలంగాణలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎనిమిది మంది ఎంపీలను రాజీనామా చేయమని వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు తెలంగాణ ప్రజలకు ఏమి సమాధానం చెబుతారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇచ్చిన హామీలను, చేసిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలనీ, ఇప్పటికైనా వేములవాడ దేవాలయ అభివృద్ధికి ఏటా వందకోట్ల కేటాయించాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, బిళ్ళ కృష్ణ, నామాల శేఖర్, సగ్గు రాహుల్, అన్నం నర్సయ్య, నేరెళ్ళ కిరణ్, మోక్షిత్, ఏధుల అశోక్, అన్నారం శివ,కోరేపు వెంకటేష్, శివ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎచ్ డి కంపెనీ యాజమాన్యం






- **యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కార్మికుడి కళ్ళకి తీవ్ర గాయాలు.**
- **ప్రమాదం జరిగి 24 గంటలైనా స్పందించని సింగరేణి యాజమాన్యం**
- **కార్మకునికి యాభై లక్షలు ఎక్షగ్రెషియ ఇవ్వాలి**
- **మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 26 అక్షరం న్యూస్:

కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రవేట్ ఓబి హె డి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గాయాలైన కార్మికుడికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ప్రైవేట్ ఓబీ కంపెనీ హె డి ఎంటర్ప్రైజెస్ వద్ద రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐ ఎన్ టి యు సి కాంటాక్ట్ కార్మికుల నాయకులు ధర్నా నిర్వహించారు.ఓబీ కంపెనీ లో రోజువారీగా చేసే బ్లాస్టింగ్ లో గురువారం జరిగిన బ్లాస్టింగ్ లో కాంట్రాక్టు కార్మికుడు ఆడేపు శ్రీకాంత్ కళ్ళలో బ్లాస్టింగ్ పౌడర్ పడి శ్రీకాంత్ రెండు కళ్ళకు తీవ్ర గాయం కాగా పరిస్థితి విషమించడంతో హుటాహుటిన కరీంనగర్ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్యం అందించి శ్రీకాంత్ ను డిశ్చార్జ్ చేసి ఇంటి వద్ద దింపి వెళ్ళారు. యాజమాన్యం నిర్లక్ష్యం వలెనే కార్మికుడికి గాయాలయ్యాయని గాయపడిన శ్రీకాంత్ కు మెరుగైన వైద్యం అందించి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగి 24 గంటలైనా స్పందించని సింగరేణి యాజమాన్యం అని నీలాదిశారు.హెచ్ డి ఓబీ కంపెనీ పైన కేసు నమోదు చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తోట చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శీను, టౌన్ ప్రెసిడెంట్ కాటన్ సత్యం, ఆర్జీ 3 ఐఎన్టీయూసీ ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షులు ఉడుత శంకర్, ఆరెల్లి కొమురయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి చిందం మహేష్, బిజెపి మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్,రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీ యూనియన్ దర్గా యాత్ర ప్రారంభించిన ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్....!





రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 26 (అక్షరం న్యూస్):

వేములవాడ పట్టణంలోనిశ్రీ రాజరాజేశ్వర ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో గొల్లపెల్లి దర్గా యాత్రకు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా ట్రాలీ యూనియన్ చేపట్టిన దర్గా యాత్రను ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ కోరుట్ల బస్టాండ్ నుండి తిప్పాపురం బస్టాండ్ వరకి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అన్నం సంపత్ ఉపాధ్యక్షులు నారాయణ, క్యాషియర్ మల్లయ్య, వావిలాల నరసయ్య, అశోక్, మల్లేశం, కిషన్, షఫీ చిదురాల లక్ష్మణ్, హైమద్, విక్రమ్, వేణు, జక్కుల మహేష్, సాగర్ల నరసయ్య, తిరుపతి, ఎడపల్లి నరసయ్య. భజనపురి ప్రసాద్. సయ్యద్ షాహిద్ సత్తార్ . దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## సబ్బండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్...!

**ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట.**

**మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 26 (అక్షరం న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ సబండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్ గా తెలంగాణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ శుక్రవారం వట్టెములలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్లో విద్యా వైద్య వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూనే విద్యుత్ సంక్షేమ ఐటీ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ అని గతంలో బీసీలకు కేవలం రూ.4,000 కోట్లు కేటాయించి ఒక్క పైసా ఖర్చు చేయని బిఆర్ఎస్ సర్కార్ ను చూసామని అలాగే ఎస్టి ఎస్సి సంక్షేమానికి పెద్దపీట వేసిందని రైతన్నలు సల్లగా ఉంటేనే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని, నమ్మిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఏకంగా 72 వేల కోట్లు కేటాయించడం శుభ పరిణామం అని వ్యవసాయ అనుబంధమైన నీటిపారుదలకు 26 వేల కోట్లు కలుపుకుంటే దాదాపు లక్ష కోట్లు అన్నదాతల కోసమే కేటాయించాలని వారన్నారు. రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసావ్ వారికి బోనస్ సబ్సిడీ విత్తనాలు పరికరాలు రైతు బీమా తోఅదనంగా పంట బీమా కూడా ప్రభుత్వ భరిస్తుందని, గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి పథకాలకు ప్రత్యేక కేటాయింపులు చేస్తూనే ఉపాధి కూలీలకు ఏటా 12 వేల ఆర్థిక సహాయం ప్రకటించారని తెలిపారు. అలాగే నూతన గృహ నిర్మాణం కొరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించబోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం బడ్జెట్ అంకెలు మాత్రమే కనబడ్డాయని, కానీ కేటాయింపు ఏమాత్రం చేయలేదని సొంత వాళ్లకు పళ్లెంలో వడ్డించి ఇతరుల చేతిలో ప్రసాదం మాదిరిగా ఇస్తూ వివక్ష చూపించిందని ఎద్దేవా చేశారన్నారు మొత్తానికి ప్రజా ప్రభుత్వము అంటే ప్రజా ఆమోదిత నిర్ణయాలు కేటాయింపులు చేసే అమ్మలాంటి కాంగ్రెస్ తోనే సాధ్యమని, మరోసారి నిరుపితమైందని జన రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు ఘన సన్మానం...



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జులై 26, అక్షరం న్యూస్.

లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణం లోని స్వప్న కాలనీలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు దేశం కోసం ప్రాణాలకు తెగించి యుద్ధం చేసి అసువులు బాసిన భారత వీర సైనికుల ధైర్య సాహసాలకు నివాళులర్పించారు.అనంతరం మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు, మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్ మధ్య 1998 లో కుదిరిన లాహెూర్ డిక్లరేషన్ను ఉల్లంఘించి కాశ్మీర్ ను ఆక్రమించుకోవడానికి పాకిస్తాన్ చేసిన కుట్రకు ఫలితంగా కార్గిల్ యుద్ధం జరిగిందని, భారత భూభాగపు కార్గిల్ సెక్టర్ లో ద్రాస్, బటాలిక్, టైగర్ హిల్స్ వంటి ప్రాంతాలలో పాకిస్తాన్ ఆర్మీ, ఉగ్రవాదుల చొరబాటును భారత వీర జవాన్లు తరిమి కొట్టి విజయం సాధించారని తెలిపారు.ఆపరేషన్ విజయ్ పేరుతో దాదాపు రెండు లక్షల మంది సైనికులతో మూడు నెలల పాటు అత్యంత ప్రతికూల పరిస్థితులలో వీరోచితంగా పోరాడి 1999, జులై 26న తిరిగి మన స్థావరాలను మన సైన్యం స్వాధీనం చేసుకుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి,రాయల్ల నవీన్, తమ్మన వేణి సతీష్,మాజీ సైనికులు నారాయణ, వెంకటస్వామి, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ స్కూల్ విధుల నిర్వహణ పట్ల అంగన్ వాడి టీచర్లకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **10 రోజుల్లో ప్రతి అంగన్వాడి కేంద్రం పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలి**
- **0-5 వయస్సు పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలి**
- **గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**
- **మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి జూలై-26 అక్షరం న్యూస్

అంగన్వాడీ కేంద్రాన్ని పూర్వ విద్య కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో ప్రీ స్కూల్ విధుల నిర్వహణ పట్ల అంగన్ వాడి టీచర్లకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడీ టీచర్లు సహాయకుల ఖాళీలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అంగన్వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా (ప్రీ స్కూల్) గా ఏర్పాటు చేయడంలో ఉద్దేశ్యం ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కు పూర్తిస్థాయిలో అర్థం కావాలని, మాస్టర్ ట్రైనర్లు క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్ల విధి నిర్వహణను పరిశీలించి ప్రభుత్వ లక్ష్యాలు అమలవుతున్నాయో లేదో పరిశీలించాలని, అవసరమైన చోట అంగన్వాడీ టీచర్లను (4,5) ను చిన్నచిన్న గ్రూపులుగా చేసి వారికి ప్రీ స్కూల్ టీచర్ శిక్షణ అందజేయాలని అన్నారు.

అంగన్వాడి టీచర్లకు శిక్షణ ప్రక్రియ 15 రోజులలో పూర్తి చేసి జిల్లాలో క్షేత్రస్థాయిలో 100% ప్రీ స్కూల్ సమర్థవంతంగా నడిచేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు పిల్లలు యూనిఫామ్ ధరించి వచ్చేలా చూడాలని అన్నారు. రాబోయే పది రోజులలో అంగన్వాడీ కేంద్రాలలో పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ లైట్ ఉండేలా చూసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల ఎదుగుదలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణలో అవసరమైతే సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలలో అనేమియా, చిన్నపిల్లలలో అండర్ వైట్ , సామ్ ఉన్న పిల్లల పూర్తి వివరాలు సంబంధిత సూపర్వైజర్ దగ్గర ఉండాలని, సామ్ పిల్లల వివరాలను వైద్యశాఖ అధికారులకు అందించాలని, పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషక అందజేయాలని, ఆర్.బి.ఎస్.కే అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సేవలు పూర్తిస్థాయిలో అందుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణీ స్త్రీలు రెగ్యులర్గా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్ పర్యవేక్షించాలని, గర్భిణీ స్త్రీలు రాని పక్షంలో దానికి గల కారణాలను తెలుసుకుంటూ వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా అందించే సేవలు విస్తృతంగా ప్రచారం కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీ నిర్వహణ**
- **పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలి**
- **సఖి కేంద్రం, అంగన్వాడి కేంద్రం , బాలల రక్ష భవన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, జూలై-26 అక్షరం న్యూస్బీ

సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సఖి కేంద్రం, తెనుగు వాడలోని అంగన్వాడీ కేంద్రం, శ్రీనివాస థియేటర్ సమీపంలో గల బాలల రక్ష భవన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రస్తుతం సమాజంలో మహిళలు ,బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింస ల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా సఖి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించాలని, ప్రతి మహిళకు సఖి కేంద్రం పట్ల అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్లను కూడా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేయాలని, ఇందులో భాగంగా ప్రతిరోజు నిర్దేశించిన కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో రెగ్యులర్ గా పిల్లల ఎదుగుదలను మానిటరీ చేయాలని కలెక్టర్ సూచించారు. బాలల రక్ష భవన్ పరిశీలించిన కలెక్టర్ సంబంధిత కార్యాలయం రికార్డులు ఆన్ లైన్ లో నమోదు చేయాలని , భవన్ నుంచి చేపట్టాల్సిన హెూమ్ విజిట్ లను తెలియజేస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ గా హెూమ్ విజిట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రహరీ గోడ, గేట్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేసి సఖి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రంగంపల్లిలో ఉన్న బాయ్స్ హాస్టల్ ను కలెక్టర్ సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సఖి సెంటర్ కో ఆర్డినేటర్ స్వప్న,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో కార్మికులకు మొండి చేయి



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 26 అక్షరం న్యూస్ :

కార్మిక సంక్షేమ అభివృద్ధికి, తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా బడ్జెట్లో కేటాయించలేదని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.......సెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2,91,159 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టి.వివిధ రంగాలకు కోట్ల రూపాయల నిధులను కేటాయించి కార్మికుల, సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, కార్మికుల ఆశలపై నీళ్లు చల్లారని స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సమాజంపై నిర్లక్ష్యానికి ఇంతకంటే మరో నిదర్శనం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కార్మికులు ఈ ప్రభుత్వానికి గుర్తు రాలేదా అని స్వామి అన్నారు.గత ప్రభుత్వం , లాగానే ఈ ప్రభుత్వం కూడా కార్మికుల పైన, నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు. దురదృష్టం ఏమిటంటే ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడిచిన కూడా ఇప్పటివరకు కార్మిక శాఖ మంత్రిని మరియు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ సంక్షేమ మండలికి చైర్మన్ ను కూడా నియమించలేదని అన్నారు.

## పంచాయతీ అధికారిగా సమ్మిరెడ్డి



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)జులై 26, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండల పంచాయతీ అధికారిగా సమ్మిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలలో భాగంగా వచ్చిన ఏం సమ్మిరెడ్డి మండల పంచాయితి అధికారి, పి సచిన్ ఏ.ఈ. పి. ఆర్. బాధ్యతలు స్వీకరించడంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్య దర్శన్ రావు తో పాటు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.2

## సీఎం మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా )జులై 26 అక్షరం న్యూస్:

శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పెరిక కార్పొరేషన్ కు 50 కోట్ల నిధులు కేటాయించినందుకు శుక్రవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో మండల పెరిక కులస్తులు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఐటీ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల పెరిక సంఘం నాయకులు సందెల కుమార్, బత్తుల రమేష్, నరెడ్ల శ్రీనివాసరావు, దోమటి రవీందర్, రామినేని రవీందర్, దొమ్మటి కిరణ్, ఊగే కుమార్, దుండె రాజేందర్, దొంగరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవే లక్ష్యంగా పనిచేయాలి




ఎంపీడీవో శైలజరాణి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 26 అక్షరం న్యూస్ :

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని రామగిరి ఎంపీడీఓ బి.శైలజరాణి అన్నారు. రామగిరి మండలం నుండి బదిలీ పై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులును , కొత్తగా బదిలీపై వచ్చిన కార్యదర్శులను, బదిలీ పై వెళ్లిన ఆఫీస్ సబ్ ఆర్డినేట్ పోషమల్లును శుక్రవారం ఘనముగా సత్కరించడం జరిగింది. ఎక్కడికి వెళ్ళిన మంచి పేరు తెచ్చుకోవాలని, ప్రజలకు సేవా చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమములో తాజా మాజీ ఎంపీపీ అరెల్లి. దే వక్క కొమరయ్య గౌడ్, సూపరిండెంట్ దేవరకొండ.ఉమేష్, ఈసీ రాసపల్లి. లక్ష్మన్, సీనియర్ అస్సిటెంట్ ఎండీ.షరీఫ్ పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు తప్పిన ప్రాణ నష్టం



మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూలై 26 (అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని బాధిత కుటుంబానికి అదుకోని ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని వేడుకోలు వారం పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పోలారం గ్రామానికి చెందిన మొహమ్మద్ గౌసియా రషీద్ అనే దంపతులకు చెందిన మట్టి గోడ ఇల్లు శుక్రవారం ఉదయం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగాలేదని పెను ప్రమాదం నుండి బయట పడ్డారని బాధితులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు గుర్తించి తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి.. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### సీజనల్ వ్యాధులు, అంతర్గత రోడ్ల నిర్మాణము, స్త్రీ శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి,లి









మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 26(అక్షరం న్యూస్) ఉమ్మడి మండలాల లో

అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రం రైతు వేదికలో కొత్తగూడ ,గంగారం మండలాలకు సంబంధించి, అధికారులు సీజనల్ వ్యాధులు అంతర్గత అభివృద్ధి పనులు, స్త్రీ శిశు సంక్షేమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో టీబి, న్యూట్రిషన్ ఎన్ సి డి, ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించాలని, సబ్ సెంటర్స్ ,అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా, స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలనీ, జిల్లాస్థాయిలో యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలని ప్రతి (15) రోజులకు ఒకసారి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు పెండింగ్ పనులు ఉంటే వెంట వెంటనే పూర్తి చేయాలని ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వసతి గృహాలు సీజనల్ వ్యాధుల అరికట్టడం, సానిటైజేషన్, వాటర్ ట్యాంక్స్ శుభ్రత, క్లోరినేషన్, గ్రామాలలో క్లీనింగ్ పనులను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు

మండలాల పరిధిలో శ్యామ్, మామ్, కేసులను నార్మల్ స్థాయికి తీసుకురావడానికి వారి తల్లిదండ్రులను ఒప్పించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారుఅనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు (260) మంది బాలికలు చదువుకుంటున్న ఈ ఉన్నత పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, స్వయంగా హాస్టల్లోని కిచెన్, టాయిలెట్స్, వంటగది, మెడికల్ రూమ్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లను తనిఖీ చేసి హాస్టల్లో పరిశు భ్రత పాటించాలని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని టీచర్లను ఆదేశించారుప్రాథమిక ఆరోగ్య ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రంలోని ల్యాబ్ ఫార్మసీ, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ ,ఎం సి డి కౌంటర్, ఐపీ రూమ్, డెలివరీ రూమ్ ఆపరేషన్ థియేటర్,లను తనిఖీ చేశారునార్మల్ డెలివరీ అయిన కొత్తగూడ మండలం పోలరం గ్రామానికి చెందిన మహేశ్వరి తో మాట్లాడుతూ, అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు సబ్ సెంటర్ పరిధిలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని సూచించారు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సక్రమంగా నిధులు నిర్వహిస్తే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని అందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు

ప్రతి ఒక్క ఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో శ్రద్ధగా పనిచేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు కొత్తగూడ, గంగారం మండలాలకు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ఒకటే ఉందని మరొకటి మంజూరు చేయవలసిందిగా స్థానికులు కలెక్టర్ ను కోరారు ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) లెనిన్ వత్సాల్ టోప్పో జిల్లా పరిషత్ సీఈవో నర్మద వైద్యాధికారిణి డాక్టర్ కళావతి భాయి, డిపిఓ హరిప్రసాద్ డిడబ్ల్యూఓ వరలక్ష్మి, కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇది కటా కట్ బడ్జెట్ కాదు కటాఫ్ బడ్జెట్ - రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ జులై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్నికల హామీలలో ప్రగల్భాల పలికి బడ్జెట్ లో మాత్రం అట్టి హామీలు ప్రస్తావనకు కూడా తీసుకురాలేదనీ రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి అన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ కే చెందుతుంది. బడ్జెట్ లో 15 శాతం విద్యకే ఖర్చు పెడతాం, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ పెడతాం, విద్యార్థినులకు స్కూటీ లు ఇస్తాం అని చెప్పి పిల్లలను, యువత ను మోసం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెలా 2500 ఇస్తాము అని చెప్పి బడ్జెట్ ప్రసంగం లో ఆ ఊసే ఎత్తక మహిళలను మోసం చేశారు. నిరుద్యోగ భృతి కి అదే మొండి చేయి చూపెట్టి నిరుద్యోగులను మోసం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 4000 కి పెంచుతాం అని చెప్పి ఇప్పుడు బడ్జెట్ లో పెంపు అంశం లేకుండా చేసి వయో వృద్ధులను మోసం చేశారు. ఇలా ప్రగల్భాల కాంగ్రెస్ బడ్జెట్ సమావేశం పేలవంగా సాగింది. గత ప్రభుత్వం ఎస్సీ సంక్షేమం మరియు దళితబంధు కోసం 54వేల కోట్లు కేటాయించగా కాంగ్రెస్ ఈసారి 33వేల కోట్లతో మమా అనిపించారు. సచివాలయానికి పేరు పెట్టినంత మాత్రమే కాదు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి లోకి వస్తేనే నిజంగా రాష్ట్రం అభివృద్ధి చెందినట్టు అని ఆమె అన్నారు.బడ్జెట్ ప్రసంగం మొదట్లో బట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలలో తలసరి ఆదాయంలో అసమానతలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం 9లక్షలు పైచిలుకు ఉంటే వికారాబాద్ జిల్లా తలసరి ఆదాయం 1.50 లక్షలే ఉండడం ఆందోళనకరం అంటూనే ఏ జిల్లా కు కూడా స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక చేయలేదు. పెద్దపల్లి జిల్లా గురించి కానీ ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం ఇచ్చే రామగుండం ప్రాంతం గురించి కానీ ఒక్క మాట కానీ హామీ కానీ రాలేదు. సింగరేణి ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న టాక్స్ రీయింబర్స్మెంట్, రామగుండం పారిశ్రామిక ప్రాంతం అవ్వడానికి బీజం అయిన జెంకో సంస్థకి 10కోట్లు కేటాయిస్తే మరో 5 నుండి 10 ఏళ్లు ఉత్పత్తి సాగించొచ్చు అని నిపుణులు చెప్తున్నా ప్రభుత్వం దగ్గర 10కోట్లు కరువయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే కొత్త విద్యుత్ సంస్థ నిర్మిస్తున్నాం అని రోజుకి 4 సార్లు చెప్తూ ఉద్యోగులను, ప్రజల్ని మభ్య పెడుతూనే ఉన్నాడు కానీ బడ్జెట్ లో ఈయన వాదానికి విలువే లేదు అని తేటతెల్లం అయ్యింది. వరద రాకుండా గోదావరి నదికి కరకట్ట నిర్మాణం, అంతర్గామ్ మంచిర్యాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ (%=వీజ%) ని రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (%=ఖణూ%) గా మార్పు చేసే విధానానికి ఇలా మానిఫెస్టో లో చెప్పిన ఏ విషయం తీసుకున్నా చెయ్యి గుర్తు పార్టీ కి ఓటు వేసినందుకు రామగుండం ప్రజలకు మొండి చెయ్యే గతి అయ్యింది.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ )జూలై 26: వర్ష కాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాదుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పీహెచ్సీ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి నీరు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులుప్రబలకుండా గ్రామాలలో అవగాహన కల్పిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరంతరం ప్రజలకు వాటి పట్ల సంపూర్ణ అవగాహన కల్పిస్తూ చైతన్య పర్చాల్సినభాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు దోమ తెరలు వాడేలా ప్రజలకు

అవగాహన కల్పించడంతో పాటు ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విదంగా, నీటి నిలువలుఉండేగుంతలుపారవేసిన ప్లాస్టిక్ బాటిళు ,, కొబ్బరి చిప్పలు పరిసరాలలో లేకుండ ఉండేటట్లు ప్రజలను చైతన్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు. జ్వర భాదితులు ఉన్నట్లయితే తక్షణమే వారికి తగిన చికిత్స అందించాలని, గ్రామాలలోని సైడు కాలువలుపరిశుభ్రంగా ఉండే విధంగా గ్రామ పంచాయతీ పారిశుద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని అన్నారు. వర్ష కాలంలో వచ్చేన్యూమోనియా, వాంతులు, విరేచనాల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఆరోగ్య ఉప కే%శీ%ద్రాలలో, ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తల వద్ద అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి కమలహాసన్, సూపర్వైజర్లు ఝాన్సీరాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్లు విషవర్షన్ రెడ్డి, పాండరి, వేణుగోపాల్ రెడ్డి, ఏఎన్ఎం యాదలక్ష్మి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయరంగానికి పెద్దపీట వేసాం

- బడ్జెట్‌లో 72 వేల కోట్లు కేటాయించాం
- హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లా చేస్తామన్నావ్
- మూసీలో ఈతకొట్టేలా చేస్తానని ప్రగల్భాలు పలికావు
- గప్పాలు కొట్టే చరిత్ర నీదే అంటూ మంత్రి జూపల్లి విమర్శలు

హైదరాబాద్,జూలై26అక్షరం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా ట్రాష్.. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని.. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... 2023లో రెండు లక్షల తొంభై వేల కోట్లు ఖర్చు చేసినట్టు కేసీఆర్ ప్రజలకు చూపించారని.. ఆదాయాన్ని ఎక్కువగా చూపించి ప్రజలను మోసం చేసినప్పుడు.. అది గ్యాస్, ట్రాష్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ బడ్జెట్‌లో 25 శాతం వ్యవసాయానికి ఖర్చుపెడితే.. 15 శాతం గత ప్రభుత్వం అప్పులు తీర్చడంలోనే సరిపోతుందని తెలిపారు.కేసీఆర్ అమల్లోకి తెచ్చిన రైతు బంధుని రైతు భరోసాగా మార్చి కొనసాగించామన్నారు. రైతు పండించిన ధాన్యానికి అదనంగా 500 రూపాయిలు బోనస్ ఇచ్చామన్నారు. ఏడు నెలలకే తాము 30,000 కోట్ల అప్పు తెచ్చామని కేసీఆర్ మాట్లాడుతున్నారని.. తాము తెచ్చిన అప్పు బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతుం దంటూ వ్యాఖ్యలు చేశారు. 'అసెంబ్లీకి కేసీఆర్ ఇన్నిరోజులు ఎందుకు రాలేదు? అంత గర్వమా? కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డిది చిన్న వయసు కాబట్టి ఆయన ముందు అసెంబ్లీలో కూర్చోవడానికి కేసీఆర్‌కు చిన్న చూపా?' ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరు గ్యారంటీలు కూడా ఒక్కొక్కొటిగా అమలు చేస్తున్నప్పటికీ కేసీఆర్ తమపై విమర్శలు చేస్తూన్నారని మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేసీఆర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని జగ్గారెడ్డి విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో నిన్నటి బ్జడెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బ్జడెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు.

# హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి అడుగులు !



హైదరాబాద్, జూలై 26 అక్షరం న్యూస్)

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు, దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి రాకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో బడ్జెట్ ప్రతిపాదనలను చూశాక హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్‌కు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కేటాయింపులు ఇంతగా గతంలో ఎప్పుడూ జరగలేదు. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. దీంతో ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడానికి వీలవుతుంది. అలాగే అన్యాక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు వీలవుతుంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు కూడా కలసి రానుంది. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయింపు జరిగింది. ఇవన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్ట య్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన చేసి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ హైడ్రా అనే ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేశారు. బడ్జెట్‌లో 'హైడ్రా'కు 200 కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వ సంకల్ప శుద్ధికి నిదర్శనం. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి రానున్నాయి. సుమారు 2 వేల చదరపు కిలోమీటర్లు, 27 మునిసిపాలిటీలు, 33 పంచాయ తీలను కలుపుకొని స్వయం ప్రతిపత్తితో ఉండేలా హైడ్రాను అందుబాటులోకి తెచ్చారు. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం సరికొత్తగా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను అందుబాటులోకి తెచ్చింది. భూముల ధరలకు రెక్కలు రావడంతో రాత్రికి రాత్రే మట్టిపోస్తూ చెరువులను నామరూపం లేకుండా పూడ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాల తో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷-లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేసుకుంటారు. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించనున్నారు. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పని తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నారు. ఇలా, నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో ఆవిర్భవించిన 'హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పరిరక్షణ ప్రాధికార సంస్థ హైడ్రా పనితీరుతో నగర రూపురేఖలు మారనున్నాయి.





## అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు.సౌజన్యంతో భక్తులకు అమ్మ వారి తీర్థ ప్రసాదాలు పంపిణి...



హైదరాబాద్, జూలై 26అక్షరం న్యూస్)

గత కొన్నేళ్ళుగా ప్రతి శుక్రవారం స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో 50 కేజీల పులిహోర, డ్రైవర్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం అలాగే గాదెలపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, మరియు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో పులిహోర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం భక్తులకు వితరణ చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం ఈ కార్యక్రమాలు జరుపుతూనే ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు.

మామిడి అయ్యప్ప, వల్లూరి జగన్నాథ రావు శర్మ, దేవి చౌక్ సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కనకాలపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ క్యాంప్






హైదరాబాద్, జూలై 26అక్షరం న్యూస్)

యానం నియోజకవర్గం యానం నూతనంగా ఏర్పాటు అయిన కనకాలపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ జనరల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు కనకాల పేట మున్సిపల్ కళ్యాణ మండపంలో కాపుల పాలెం లయన్స్ క్లబ్ గోల్డ్, యానం లయన్స్ క్లబ్ పిల్లరాయ, కనకాల పేట లయన్స్ క్లబ్ పర్యవేక్షణలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్ లో నిపుణులైన డాక్టర్లచే 40 మంది నిర్ధారణ పరీక్షలుచేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సమాజంలో ప్రజలు షుగర్ వ్యాధి బారిన పడుతున్నారని దీనిని ముందుగానే గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, పులవర్తి శ్రీనివాస్, కవల గణపతి రావు, చిక్కాల నరసింహమూర్తి,పోలిశెట్టి రామకృష్ణ, కోనదేవ, కోన సూరిబాబు,గొర్రెల రాజేష్, నల్ల సురేష్, ఎం శ్రీపతి(శ్రీను) దంగుడు బియ్యం చంద్రశేఖర్, కావల తిరుమల నాయుడు, కవల బాబులు, కవల వెంకటేష్, నామ గోపి,తదితరులు పాల్గొన్నారు.

## జింకల బారి నుండి రైతులను కాపాడండి



రైతు, వ్యవసాయం సంఘాలు డిమాండ్

హైదరాబాద్, జూలై 26అక్షరం న్యూస్)

మండలంలోని కుంకనూరు, పొట్లపాడు,బెల్లందొడ్డి, అలారుదీన్నే, కొత్తపేట, పుల్లాపురం, దేవనకొండ, తెర్నేకల్ తదితర గ్రామాల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ రైతుల పంట పొలాల పై దాడి చేస్తున్న జింకల బారి నుండి రైతాంగాన్ని కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ , రైతు సంఘ మండల కార్య దర్శి సూరి, అశోక్ , వ్యవసాయ కమిషన్ మండల కార్యదర్శి మాహబూబ్ భాష, నాయకులు గాజుల శ్రీనివాసులు, యూసుఫ్ భాష, శుక్రవారం మండల తాసిల్దార్ ఈశ్వరయ్య శేట్టికి వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఆశతో ఖరీఫ్ సీజన ప్రారంభించిన రైతన్నలకు జింకల రూపంలో తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని రైతులు సాగు చేసుకున్న వేరుశనగ, పత్తి, టమోటా, మిరప తదితర పంటలపై దాడి చేస్తూ పంటలను నాశనం చేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నాయని సంబంధిత అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా జింకల పార్కు ఏర్పాటు చేస్తామని పదే పదే హామీ ఇస్తున్న ఆచరణలో మాత్రం చేయడం లేదని వెంటనే జింకల పార్కు ఏర్పాటు లేదా జింకల తరలింపు కార్యక్రమాన్ని చేపట్టి రైతులను ఆదుకోవాలని వారుకోరారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం 8.625 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపు

మెదక్ జిల్లా బిజెపి నాయకుడు మందారెడ్డిలి??

హైదరాబాద్, జూలై 26అక్షరం న్యూస్)

:లికేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వివిధ రంగాలకు 8,62,488 కోట్ల రూపాయలు కేటాయించడం గర్వంగా ఉందని మెదక్ జిల్లా బిజెపి నాయకులు నందా రెడ్డి మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నాయకత్వంలో నిర్మల సీతారామన్ కోట్ల రూపాయలు కేటాయించిన విషయం తెలంగాణ ప్రజలు తెలుసుకుంటున్నారని నందా రెడ్డి మాట్లాడారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 32,414 కోట్లు రూ.లు, వ్యవసాయరంగ ఆధునీకరణ మరియు అభివృద్ధి కోసం 1,345 కోట్లు రూ.లు పన్నుల్లో వాటా 1,96,420 కోట్లు రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని నందారెడ్డి తెలిపారు.సమగ్ర శిక్ష అభియాన్ 8,114/- కోట్లు రూపాయలు,లిమహిళలు,గర్భిణీలు, చిన్నారుల కోసం అంగన్వాడీ సౌకర్యాల పెంపు కోసం 9,172/-కోట్లు రూపాయలు,లిగిరిజన విశ్వవిద్యాలయం కోసం 980 కోట్లు రూపాయలులికంపా పథకం 4,018 కోట్లు రూపాయలు నిర్మల సీతారామన్ ఆర్థికమంత్రి కేటాయించారని మెదక్ జిల్లా బిజెపి నాయకులు మందారెడ్డి మాట్లాడారు.లిపెన్షన్ల కోసం 2,078 కోట్లు రూపాయలులి14 వ ఆర్థిక సంఘం 8769 కోట్లు రూపాయలు,లి15వ ఆర్థిక సంఘం కింద 10,882 కోట్ల రూపాయలు,లిప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు రూపాయలు,లిస్మార్ట్ సిటీ యోజన కింద 500 కోట్లు రూపాయలు కేటాయించాలని మెదక్ జిల్లా నాయకులు రంగారెడ్డి తెలిపారు.లిఅమృత్ పథకానికి 3856 కోట్లు రూపాయలు,లిరామగుండం ఎన్టిపిసి కోసం 10,997 కోట్లు రూపాయలు,లివిద్యుత్తు రంగం బలోపేతం కోసం 786 కోట్లు రూపాయలు

లిసాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2 438 కోట్లు రూపాయలు ను అభివృద్ధి కోసం బిజెపి నాయకుడు నందా రెడ్డి మాట్లాడారు.లిజాతీయ రహదారుల ఏర్పాటు విస్తరణ కోసం 1,58,000 కోట్ల రూపాయలను,

లిరైల్వే అభివృద్ధి కార్యక్రమల కోసం 34,992 రూపాయలను,లిప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 3672/ కోట్లు రూపాయలను,లిజల జీవన్ మిషన్



కింద 1,588 కోట్లు రూపాయలను కేటాయించిందని బిజెపి నాయకుడు నందా రెడ్డి తెలిపారు.లి%ఎవీ% కిసాన్ సమ్మన్ నిధి 10,086 కోట్ల రూపాయలను,

లిరైతులకు కనీస ధర చెల్లించి ధాన్యం సేకరణ కోసం 1,86,840 కోట్లు రూపాయలను,లిరైతులకు ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రూపాయలను

లిరామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ కోసం 6,338కోట్లు రూపాయలను నరేంద్ర మోడీ తెలంగాణకు కేటాయించాలని మందారెడ్డి తెలిపారు.

లివరంగల్ అదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు రూపాయలలో,లిఆయుష్మాన్ భారత్ ద్వారా వెల్నెస్ సెంటర్ల ఏర్పాట్ల కోసం 902 కోట్లు రూపాయలను,

లిజాతీయ ఆరోగ్య మిషన్ కింద 6968/ కోట్లు రూపాయలను,లికరోనా వ్యాక్సిన్ కోసం 1800/-కోట్లు రూపాయలనులిస్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు రూపాయలను,లిప్రధానమంత్రి స్వానిధి యోజన కింద 848 కోట్లు రూపాయలను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిందని నల్లారెడ్డి తెలిపారు.లిప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు రూపాయలను,లిరీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు రూపాయలను,లిప్రధానమంత్రి ముద్ర యోజన కింద 58,471 కోట్లు రూపాయలను,

లివిద్యా విభాగాల వివిధ పథకాల కోసం 12,548 కోట్లు రూపాయలనులిషెడ్యూలు కులాలు షెడ్యూలు తెగలు అభివృద్ధి కోసం 3,014 కోట్ల రూపాయలను,

లిటూరిజం అభివృద్ధి కోసం 958 కోట్ల రూపాయలను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ అభివృద్ధి కోసం కేటాయించిందని నందా రెడ్డి తెలిపారు.లిమైనార్టీ సంక్షేమ పథకాల అమలు కోసం 1,214/-కోట్లు రూపాయలను కేటాయించి తెలంగాణ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేర్వి రామంగా కృషి చేస్తున్నారని మందారెడ్డి తెలిపారు.అన్ని రంగాల అభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ? రాష్ట్రానికి అన్యాయం చేసిందని చెప్పడం ప్రజలని తప్పుదారి పట్టించడం అవుతుందని మందారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలకు తెలంగాణ ప్రజలు మోసపోకుండా, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, బిఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని మెదక్ జిల్లా బిజెపి నాయకుడు నందా రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో ఒక హైదరాబాద్ నుండి 60 శాతం నిధులు వస్తుండగా హైదరాబాద్ కు అతి తక్కువ రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి, తెలంగాణకు తీవ్రంగా నష్టం చేసిందని రాజకీయ విశ్లేషకులు మేధావులు వ్యవసాయ , ఉద్యోగ ఉపాధ్యాయులు ఆఎందరు విమర్శించుచున్న విషయం తెలిసిందే కదా........!

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని నిరసన



హైదరాబాద్, జూలై 26అక్షరం న్యూస్)

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గత 11 సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తూ కుటుంబాలకు దూరంగా బదిలీలు లేక ఇబ్బంది పడుతున్నామని, వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఖాళీగా ఉన్న పీజీటీ, టీజీటీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీపా జోషి, ఉపాధ్యాయులు పిజిటి, టిజిటి బృందం పాల్గొన్నారు.

# నెక్కొండలో సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం



నెక్కొండ జూలై 26 అక్షరం న్యూస్)

నెక్కొండ మండలంలో జరిగినటువంటి సిపిఐ శిక్షణ తరగతులలో భాగంగా అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం సీపీఐ రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు నెక్కొండ మండల కేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమానికి మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అద్యక్షత వహించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు, ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతున్నదని, అయినా పాలకులు పేదల అభివృద్ధిని విస్మరించి కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నారని అన్నారు. ఒకే దేశంలో ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చిన ప్రజల మధ్య రోజూవారి ఆదాయం వ్యత్యాసం వేల రెట్లు ఎక్కువగా ఉందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. ఈ క్రమంలో దేశంలోని భూర్జువా రాజకీయ పార్టీలు కులం, మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తూ దోపిడీ పై తిరుగుబాటు చేయకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఈ తరుణంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక దేశమైన భారత దేశంలో మత రాజకీయాలు, మతోన్మాద శక్తులు అంతరించిపోక తప్పదని అన్నారు.

కేంద్రంలో గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, తిరిగి మరోసారి వారి అండతోనే అధికారంలోకి వచ్చి వారి మేలుకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు. పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. దళితుల, గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ పాలిత రాష్ట్రాలలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యమని, గడిచిన లోక్ సభ ఎన్నికలలో దేశ ప్రజలు మోడీ కి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు.కేంద్రంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇందుకు నిదర్శనం అని, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తీరని ద్రోహం తలపెట్టినా బీజేపీ ఎంపీలు, నాయకులు వంత పాడడం శోచనీయమన్నారు.తెలంగాణ విభజన హామీలు నెరవేర్చకున్నా కేంద్ర ప్రభుత్వానికి భజన చేస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలు,కష్ట జీవుల కోసం రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మిషా, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, జిల్లా సమితి సభ్యులు ఆరెల్లి రవి, మియాపురం గోవర్ధన్, గడ్డం యాకయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిడ్డి పార్థసారథి, లాదెళ్ల శరత్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, అయితే యాకోబు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, దామర కృష్ణ, మైధం యాకయ్య,సింగం వెంకటలక్ష్మి ,నీరెటి రజిత ఫాయాజ్ శ్రీలత సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం: సిపీ సుధీర్ బాబు ఐపిఎస్

రాచకొండ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ 2వ సర్వసభ్య సమావేశం

2024 ద్వారా పలు నూతన నిర్ణయాలు

హైదరాబాద్, జూలై 26అక్షరం న్యూస్)

రాచకొండ కమిషనరేట్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ 2వ సర్వసభ్య సమావేశం-2024 శుక్రవారం నేరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో కమిషనర్ సుదీర్ బాబు ఐపిఎస్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించి వారి అవసరాలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సంవత్సరం ఎజెండాలో పేర్కొన్న పలు అంశాలను పరిగణలోకి తీసుకుని వాటి అమలుకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు.



ఉన్నతాధికారులకు,సభ్యులకు మధ్య వారధిగా ఉంటూ సిబ్బంది సంక్షేమం కోసం పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సొసైటీ సిబ్బందికి సూచించారు. సొసైటీ సభ్యులు తమ అకౌంట్ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సులువుగా తెలుసుకునేలా వైకే ఇన్నోసాఫ్ట్ సంస్థ ద్వారా ఒక నూతన మొబైల్ ఆప్ అందుబాటులోకి తెస్తామని కమిషనర్ పేర్కొన్నారు.ఈ ఏడాది సమావేశం ద్వారా అమలు కానున్న నూతన అంశాలను పరిశీలిస్తే... ఈ ఏడాది నుండి సభ్యుల మరణానంతరం అంత్యక్రియలకు అందించే డబ్బును యాభై వేల నుండి అరవై వేలకు పెంచడం జరిగింది. పదవీ విరమణ సమయంలో అందించే డబ్బును ముప్పై వేల నుండి నలభై వేలకు పెంచడం జరిగింది. సొసైటి సభ్యుల పిల్లలకు అందించే మెరిట్ స్కాలర్షిప్ లను విభాగాల వారీగా పెంచనున్నారు. ప్రస్తుతం సొసైటీ ద్వారా మంజూరు చేస్తున్న లోన్ మీద వడ్డీని 9% నుంచి 8.4% కి తగ్గించనున్నారు. అన్ డిస్ట్రిబ్యూటెడ్ ప్రాఫిట్ అమౌంట్ రూ.3.91 కోట్ల రూపాయలలో సభ్యుల యొక్క షేర్ అమౌంటుపై లాభాలను 2021-22, 2022-23, 2023- 24 ఆర్థిక సంవత్సరాలకు సభ్యుల యొక్క థ్రిఫ్ట్ అమౌంటుకు కలపడం జరుగుతుంది. థ్రిఫ్ట్ అమౌంట్ పైన గత సంవత్సరం వడ్డీ 7.5% ఇవ్వగా, ఈ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 9% వడ్డీ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిటింగ్ పూర్తిచేయడం జరిగిందన్నారు.గరిష్టంగా 30 నెలల గడువులో తీర్చేలా 3 లక్షల ఎక్స్ ప్రెస్ లోన్ మంజూరు చేయడం జరుగుతుంది. బ్యాంక్ అకౌంట్స్ లో ఉన్న ఈబిఎఫ్(ఎంప్లాయ్ బెనెవొలెంట్ ఫండ్)డిఆర్ఎఫ్ (డెత్ రిలీఫ్ ఫండ్) ఫండ్స్ నుండి 80% వరకు సొసైటి సభ్యులకు లోన్ మంజూరు చేయడం కోసం ఉపయోగించనున్నారు. ఈ సమావేశంలో సొసైటి వైస్ ప్రెసిడెంట్ డిసిపి అడ్మిన్ ఇందిర, సొసైటి సెక్రెటరి ఎసిపి ఎస్బి శ్రీధర్ రెడ్డి, సొసైటి ట్రెజరర్ కె.బాలరాజ్,డైరక్టర్లు జంగయ్య, రవిందర్ రెడ్డి,వలరాజు, మహిపాల్, సువర్ణ,లక్ష్మి ప్రసన్న,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రారెడ్డి,కృష్ణారెడ్డి,ప్రసాద్ బాబు ఇతరుల సొసైటి సభ్యులు పాల్గొనడం జరిగింది.



# చిత్రోదయం


## తెలుగువారు కళకు ప్రాధాన్యం ఇస్తారు

**దేవర విశేషాలను వివరించిన జాన్వీకపూర్**



హైదరాబాద్, జూలై 26 (అక్షరం న్యూస్)
బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్ అగ్ర హీరో ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. గత నాలుగు రోజులుగా ఆమె తాజా చిత్రం 'ఉలర్ఘ్' సినిమా ప్రమోషన్లో బిజీగా ఉంది. ప్రతి ఇంటర్వ్యూలోనూ తారక్ గురించి ప్రస్తావిస్తోంది. అతని యాక్టింగ్, డాన్స్ గురించి పదేపదే చెబుతోంది. వీరిద్దరూ కలిసి 'దేవర' చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ ఆఖరి దశలో ఉంది. ఈ మేరకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవర సినిమా షూటింగ్ అనుభవాలను షేర్ చేశారు జాన్వీ కపూర్. 'తెలుగువారి పనితీరు నాకు ఎంతో ఇష్టం. వారు కళను, సినిమాను గౌరవిస్తారు వారి వ్యవహారం హుందాగా ఉంటుంది. కథపై నమ్మకంతో పని చేస్తారు. ప్రస్తుతం నేను 'దేవర'లో నటిస్తున్నా. జూనియర్ ఎన్టీఆర్ ఎనర్జిటిక్ హీరో. ఆయన రాగానే సెట్‌కే కళ వస్తుంది. అందరూ ఉత్సాహంగా ఉంటారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో మా ఇద్దరిపై ఓ పాటను చిత్రీకరించారు. తారక్ డాన్స్ వేగాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఎన్టీఆర్ ఒక్క సెకనులో దేన్నైనా నేర్చుకోగలరు. అదే విషయాన్ని నేర్చుకోవడానికి నాకు 10 రోజులు పడుతుంది. ఆయనతో తర్వాత పాట షూటింగ్ కోసం ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నా. దర్శకుడు కొరటాల శివ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. ఏ విషయమైనా సున్నితంగా చెబుతారు. ఆయనతో కలిసి పనిచేయడం ఈజీగా ఉంది' అని అన్నారు. వ్యక్తిగత విషయాల గురించి చెబుతూ 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని నా తల్లిదండ్రులు నేర్పారు. వాళ్లతో పాటు నా ఫ్యాన్స్ నన్ను చూసి గర్వించేలా ఉంటాను. ప్రస్తుతం సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నాను. రిలేషన్ గురించి వెల్లడించే సమయం లేదు. ఇటీవల ఆరోగ్యపరంగా కొంచెం ఇబ్బంది పడ్డాను. ఇప్పుడే కోలుకుంటున్నా' అని జాన్వీ చెప్పారు.

## నీహారిక నిర్మాతగా కమిటీ కుర్రోళ్లు




హైదరాబాద్, జూలై 26 అక్షరం న్యూస్)
నిహారిక కొణిదెల సమర్పణలో రూపొందిన తాజా చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' ట్రైలర్ విడుదలయ్యింది. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషించారు. యదువంశీ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా శుక్రవారం చిత్ర ట్రైలర్ విడుదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధూ జొన్నలగడ్డ.. ఇది మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకున్నారు. ఈ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందిస్తున్నా. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు థాంక్యూ. ఇది చిన్న సినిమా కాదు. కొత్త వాళ్లతో ఇలాంటి విభిన్నమైన చిత్రాన్ని తెరకెక్కిస్తున్నందుకు నిహారికను మెచ్చుకోవాలి. ఓవైపు వ్యాఖ్యాతగా, హీరోయిన్‌గా చేస్తూనే చిత్రాలను నిర్మించడం అంత సులభం కాదు. ఆమెలో ఒక వ్యాపారవేత్తను చూస్తున్నా. ఈ సినిమా మంచి వసూళ్లు అందించాలని కోరుకుంటున్నా. తెలుగు సినిమా ఇప్పుడు మంచిస్థాయిలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా మన సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు. తక్కువ బడ్జెట్‌తో నిర్మితమైన చిత్రాలను సైతం ప్రోత్సహిస్తూ మనం మరింత ఉన్నత శిఖరాలకు వెళ్తున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా నిహారిక తమ సినిమా కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ థాంక్యూ చెప్పారు.

## పాత కథకు కొత్తగా రంగులు

**రాజ్‌తరుణ్ పురుషోత్తముడు మూవీ**




హైదరాబాద్, జూలై 26అక్షరం న్యూస్)
రాజ్‌తరుణ్‌కు ప్రస్తుతం గడ్డుకాలం నడుస్తోంది. అటు కెరీర్‌పరంగా సరైన హిట్ లేదు, ఇటు వ్యక్తిగత జీవితంలోని వివాదాలు తన ఇమేజ్‌ను మసక బారుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో వచ్చిన 'పురుషోత్తముడు' శుక్రవారం విడుదలయ్యింది. రచిత్ రామ్ (రాజ్‌తరుణ్) పుట్టుకతోనే కోటీశ్వరుడు. భారత్‌లోని గొప్ప వ్యాపారవేత్తల్లో ఒకరైన పీఆర్ గ్రూప్స్ అధినేత ఆదిత్య రామ్ (మురళీ శర్మ) తనయుడు. లండన్‌లో చదువులు పూర్తి చేసుకుని దేశానికి తిరిగొస్తాడు. అతను వచ్చీ రాగానే పీఆర్ గ్రూప్స్ కొత్త సీఈవోగా నియమించాలని ఆదిత్య రామ్ నిర్ణయించుకుంటాడు. కానీ, దానికి రచిత్ పెద్దమ్మ వసుంధర (రమ్యకృష్ణ) అడ్డు చెబుతుంది. కంపెనీ బైలా ప్రకారం సీఈవోగా ఎంపికవ్వాల్సిన వ్యక్తి ఎవరైనా సరే 100రోజుల పాటు ఓ సామాన్యుడిలా అజ్ఞాత జీవితం గడపాల్సిందేనని పట్టుబడుతుంది. దీంతో రచిత్ తనని తాను నిరూపించుకునేందుకు ఇంటి నుంచి బయటకొచ్చేస్తాడు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లోని కడియం సమీపంలో ఉన్న రాయపులంక అనే పల్లెటూరికి చేరుకుంటాడు. మరి అక్కడికి వెళ్లాక రచిత్ రామ్ జీవితం ఎన్ని మలుపులు తిరిగింది?ఓ రైతు కూలీగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన అతను.. ఆ తర్వాత ఆ ఊరి పూల రైతుల్ని కాపాడేందుకు ఎలాంటి సాహసాలు చేశాడు? రచిత్‌కు.. అమ్ము (హాసినీ సుధీర్)కు మధ్య చిగురించిన ప్రేమ ఎలాంటి మలుపు తిరిగింది? అన్నది మిగిలిన కథ. కోటీశ్వరుడైన కుర్రాడు కొన్ని వ్యక్తిగత లక్ష్యాల కోసం అన్నీ వదులకొని ఓ సామాన్యుడిలా కొన్నాళ్లు అజ్ఞాత జీవితం గడపాల్సి రావడం.. ఈ క్రమంలో ఓ పల్లెటూరికి వచ్చి అక్కడ సమస్యల్ని పరిష్కరించి ఆ ఊరికి దేవుడిగా మారడం.. ఈ తరహా కథాంశాలు వెండితెరకేం కొత్త కాదు. 'పురుషోత్తముడు' కూడా ఆ తాను ముక్కే. దర్శకుడు రాసిన కథలోనూ.. తెరపై ఆవిష్కరించడంలోనూ ఏమాత్రం కొత్తదనం కనిపించదు. ఇది ఓ కోణంలో 'శ్రీమంతుడు'కు పాత వెర్షన్‌లా.. ఇంకో కోణంలో 'బిచ్చగాడు'కు అప్‌డేట్ వెర్షన్‌లా కనిపిస్తుంది. పాత్ర పరిచయం, కథా నేపథ్యంతో సినిమాను త్వరగానే మొదలు పెట్టిన దర్శకుడు రాయపులంక చేరాక, మరీ నెమ్మదిగా సాగుతుంది. హీరో-హీరోయిన్ పరిచయం, ప్రేమ మాత్రం ప్రేక్షకులకు కాస్త కాలక్షేపాన్ని ఇస్తుంది. ఎప్పుడైతే హీరో రాయపులంక పూల రైతులకు జరుగుతున్న అన్యాయాలపై తిరగబడేందుకు సిద్ధపడతాడో.. అక్కడి నుంచి కథ కాస్త వేగం పుంజుకుంటుంది.అయితే ప్రథమార్ధం వరకు పడుతూ లేస్తూ సాగిన కథనం.. ద్వితీయార్ధానికి వచ్చే సరికి పూర్తిగా గాడి తప్పింది. కథలో ఎక్కడా బలమైన సంఘర్షణ కనిపించదు. ప్రతినాయకుడి పాత్రని కూడా శక్తిమంతంగా తీర్చిదిద్దుకోలేకపోయారు. ఆ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు పెద్దగా రక్తి కట్టలేదు. క్లైమాక్స్ ఊహలకు తగ్గట్లుగా ఉన్నా.. పతాక సన్నివేశాల్లో ప్రకాశ్‌రాజ్ పాత్ర ఎంట్రీ.. ఆయన చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకుంటాయి.

## రైటర్‌గా మారిన నటుడు నాని

హైదరాబాద్, జూలై 26 అక్షరం న్యూస్)
'హాయ్ నాన్న' తో ఇటీవల మంచి విజయాన్ని అందుకున్న నటుడు నాని తదుపరి సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఇదిలాఉండగా, ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. ఆయన రైటర్‌గా మారినట్లు తెలుస్తోంది. 'హిట్ 3' కోసం ఆయన కథ రాస్తున్నారని.. దానిని ఆధారంగా చేసుకుని దర్శకుడు శైలేశ్ కొలను స్క్రిప్ట్ సిద్ధం చేయనున్నారని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ఇటీవల తెలుగులో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల్లో 'హిట్'కు విశేష ప్రేక్షకాదరణ సొంతమైంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఇప్పటికే రెండు చిత్రాలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్నాయి. దర్శకుడిగా శైలేశ్‌కు గుర్తింపు తెచ్చిపెట్టాయి. వీటికి కొనసాగింపుగా 'హిట్ 3' తెరకెక్కించనున్నట్లు దర్శకుడు ఇప్పటికే ప్రకటించారు. ఇందులో నాని హీరోగా కనిపించనున్నారు. అర్జున్ సర్కార్‌గా నటించనున్నారు. అయితే, ఈ చిత్రంలో రానా ప్రతినాయకుడి పాత్ర పోషించనున్నారని సమాచారం. శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నాని ప్రస్తుతం 'సరిపోదా శనివారం' కోసం వర్క్ చేస్తున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. నాని-వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో విభిన్నమైన కథతో తెరకెక్కుతున్న రెండో సినిమా ఇది. ఇందులో నాని మాస్‌లుక్‌లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఈ సినిమా పూర్తైన తర్వాత నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబోలో ఓ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. 'హిట్ 3'ని సైతం త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.




మరోవైపు, శైలేశ్ కొలను ఈ ఏడాది 'సైంధవ్'తో ప్రేక్షకులను అలరించారు.

## ఐద్వా రాష్ట్ర రాజకీయ తరగతులను జయప్రదం చేయండి

**- ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి.**



**ఖమ్మం/ వైరా జూలై 26 (అక్షరంన్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి కోరారు. శుక్రవారం తెల్లవారు జామున ఖమ్మం జిల్లా ఐద్వా ప్రతినిధుల బృందం రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులకు కరీంనగర్ వెళ్లారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ జూలై 26 నుంచి 29 వరకు నాలుగు రోజులు పాటు కరీంనగర్ లోని ముకుందలాల్ మిశ్రా భవన్ రాష్ట్ర క్లాసులు జరుగుతాయని, ప్రతినిధులందరూ సకాలంలో హాజరై రాజకీయ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగు రమణ, జిల్లా నాయకురాల్లూ పయ్యావుల ప్రభావతి, పత్తిపాక సులోచన, అమరావతి, భాగం అజిత, బీబీ, రమ, గుడిమెట్ల రజిత, అరుణ, అమీనా, సునీత, సుమతి, ధనమ్మ, సరోజినీ బి.పద్మ, ఎం.పద్మ, ఝాన్సీ, జ్యోతి, మంగ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాత్సల్య బ్యూటీ పార్లర్ ప్రారంభించిన కౌన్సిలర్ మాదినేని సునీత






**ఖమ్మం/ వైరా జూలై 26 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డులో బంధం కృష్ణ బంధం రమాదేవి దంపతులచే నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వాత్సల్య బ్యూటీ పార్లర్ ను 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీత ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలి అన్నారు. బంధం రమాదేవి ఉపాధి కోసం తను ఆర్థికంగా ఎదగాలి అని బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఖమ్మం పోలీసులు..





**ఖమ్మం /తల్లాడ జూలై 26 (అక్షరంన్యూస్):** ఖమ్మం సి.పి సునీల్ దత్ ఆదేశాల మేరకు , సీసీఎస్ , ఖమ్మం 3 టౌన్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో శుక్రవారం దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అయిన ఉమా ప్రసాద్ ను గాంధీ చౌక్ నందు అనుమానస్పదం గా తిరుగుచుండగా అధీనంలోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి ఖమ్మం 3 టౌన్ పి ఎస్ లో 212 , 2024 %బ / ం% 457,380 ఐపిసి తో పాటు ఇంకా 7 కేసులలో దొంగిలించిన సొమ్ము నుండి సుమారు 21 లక్షల విలువ గల 29 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. పోలీసుల తెలిపిన నిందితుడి వివరాలు సంపటి ఉమా ప్రసాద్ , ఏ ఉమా 24 సంవత్సరాలు, పాండురంగాపురం , బల్లేపల్లి , ఖమ్మం, కెసు యొక్క వివరాలు సారదినగర్ లో రాత్రి పూట ఫిర్యాదుదారుడు ఇంటి కి తాళం వేసి వెల్లి తేదీ ఖమ్మం తిరిగి వచ్చి , చూచుకోనగా ముందు తలుపు పగులగొట్టి పడక గది అల్మారాలోని బంగారు ఆభరణాలను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని ఫిర్యాదుదారుడు వచ్చి ఖమ్మం 3 టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుతమ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు .ఈ కేసు లో ఖమ్మం సిబ్బంది, ఖమ్మం 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది కలిసి పాత నేరస్తుల పై నిఘా ఉంచగా పాతనేరస్తుడు సంపట ఉమా ప్రసాద్ అనుమాన స్పదం గా తిరుగుచుండగా అతనిని పట్టు కొని విచారించగా ఈ కేసు తో పాటు ఖాన పురం హవేలీ పోలీసు స్టేషన్ లో 2 కేసులు వైరా పోలీసుస్టేషన్ పరిధి లో 2 కేసులు మరియు ఖమ్మం 2 టౌన్ పరిధి లో 3 కేసులు మరియు ఖమ్మం 3 టౌన్ పరిధి లో ఒక కేసు లో దొంగతనంనకు పాల్పడినట్లు గా నేరం ఒప్పుకొన్నాడు. అతని వద్ద నుండి సుమారు 289 గ్రాముల బంగారపు వస్తువులు సుమారు 21 లక్షల విలువ గల వాటిని పోలీసుల రికవరీ చేశారు. ఈ కేసులలో సిసిఎస్, ఎసిపి, ఎం భోజరాజు, ఖమ్మం టౌన్ ఎసిపి, ఎస్వీ రమణ మూర్తి, సీసీఎస్, ఇన్స్పెక్టర్లు బి బాలాజీ, బి రాజు, ఖమ్మం 3 టౌన్ డి.రమేష్, సిబ్బంది , సిసిఎస్ సిబ్బందిని సిపి అభినందించారు.

# సైనికుల త్యాగాలను స్మరించుకోవాలి












**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం/ తల్లాడ జూలై 26 (అక్షరంన్యూస్ ):** సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు 1877 లో సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు సుబేదార్ మేజర్ మహబూబ్ సుభాని, జనరల్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ ఏ. సురేష్ బాబు, వింగ్ కమాండర్ సురేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో స్త్రీ శక్తి భవనం లేక మహిళలు ఇక్కట్లు..

**- బిక్కుబిక్కుమంటూ కార్యాలయంలో గడుపుతున్న డ్వాక్రా సంఘాలు..**

**- ఈ ప్రభుత్వంలోనైనా భవనం నెరవేరేనా**







**ఖమ్మం/తల్లాడ జూలై 26 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలోకి అధికారంలోకి వచ్చింది. మహిళలకు వడ్డీరేని రుణాలను అందిస్తామని హామీలు కురిపించారు. ఆ డ్వాక్రా మహిళలకు కావలసిన మండల కేంద్రంలో ఉండే స్త్రీ శక్తి భవనం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. శిధిలవస్తుకు చేరిన భవనంలోనే బిక్కుబిక్కుమంటూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. తల్లాడలోని మహిళ సంఘాల భవనం ( స్త్రీశక్తి ) నిర్మాణాలు శిలాఫలకానికే పరిమితమయ్యాయి. తల్లాడలో ఆ భవనాల నిర్మాణానికి గత ప్రభుత్వం 25 లక్షలు మంజూరు చేసింది. అదేవిధంగా ఆ భవనాల నిర్మాణానికి అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపనలు కూడా చేశారు. అయినా కూడా ఇప్పటివరకు ఆ భవనాలు నిర్మాణాలు జరగటం లేదు. ఇలా శిలాపలకానికే పరిమితమై వెక్కిరిస్తున్నాయి. దీంతో మహిళా సంఘాలు ఆ పాత భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. శిధిలావస్థలో ఉన్న ఆ భవనం ఎప్పుడు కూలుతుందోననే ఆందోళనలో మహిళలు ఉన్నారు. అధికారులు ఇప్పటివరకు ఆ భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఆ భవనంలోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు మంజూరు చేస్తున్నప్పటికీ భవనాలు నిర్మించడంలో వెనకడుగు వేస్తున్నారు. తల్లాడ మండల వ్యాప్తంగా 27 గ్రామపంచాయతీలకు చెందిన మహిళా సంఘాలు ఈ కార్యాలయానికి నిత్యం వస్తూ పోతుంటారు. ఈ ప్రభుత్వంలో పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్న సీతక్క ఆధ్వర్యంలో మహిళలకు పెద్దపీట వేస్తూ డ్వాక్రా సంఘాలకు కావలసిన శ్రీ శక్తి భవనాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత మహిళలు కోరుతున్నారు.

# సైనికుల పౌరుషానికి మచ్చుతునక ఖార్గిల్ విజయం





**-ఎస్సై రవి**

**ఖమ్మం/ తల్లాడ జూలై 26 (అక్షరంన్యూస్):** మన పొరుగు దేశం పాకిస్థాన్ అక్రమంగా చొరబడి ఖార్గిల్ ను కబళిద్దామనుకుంటే గడ్డలు కట్టే చలిని కూడా లెక్క చేయకుండా మొక్కవోని ధైర్యసాహసాలు ప్రదర్శించి మన సైనికులు పాకిస్థాన్ సైన్యాన్ని తరిమికొట్టి ఖార్గిల్ లో జాతీయ జండాను పాతి విజయ బావుటా ఎగురవేసిన ఖార్గిల్ విజయం మన సైనికుల పౌరుషానికి మచ్చుతునక అని ఎస్సై బాధావత్ రవి అన్నారు .శుక్రవారం ఖార్గిల్ విజయ దివస్ ను పురస్కరించుకుని జాతీయ జండాలతో ఏనుకూర్ పుర వీధులలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం గడ్డలు కట్టే మంచుకొండల్లో మడమ తిప్పని పరాక్రమం ప్రదర్శించి పాకిస్థాన్ ను ఖార్గిల్ నుండి తరిమికొట్టి కోట్లాది భారతీయుల ఆత్మ గౌరవాన్ని సగౌరవంగా నిలిపిన మన భారత సైనికుల పరాక్రమానికి జోహార్లు అని ఆయన అన్నారు.

పాకిస్థాన్ పై ఖార్గిల్ యుద్ధంలో గెలిచి నేటికి పాతిక సంవత్సరాలు పూర్తి అయిందని ఈ విజయోత్సవాన్ని ప్రతీ భారతీయుడు గర్వంగా జరుపుకోవలసిన రోజని మన సైనికుల ధైర్య సాహసాలను ప్రతిఒక్కరు కొనియాడాలని ఆయన అన్నారు.. మాతృభూమి కోసం రెండు నెలల పాటు పోరాడి 559 మంది సైనికులు వీరమరణం పొంది రక్త తిలకం దిద్ది విజయం సాధించి న రోజని ఆయన తెలిపారు.

అనంతరం ఏనుకూర్ ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి ఖార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరుల కు జోహార్లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరు నాగేశ్వరావు మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మల్లారపు లక్ష్మీనర్సు పోలీసు సిబ్బంది టీఎస్ఆర్ఎస్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే మా లక్ష్యం..

**- భాజపా నాయకురాలు ఉప్పల శారద**

**ఖమ్మం/ తల్లాడ జూలై 26 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన తల్లాడ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఉప్పల శారద పాల్గొని మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థలపై దృష్టి సారించాలని స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పనిచేయాలనిప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీల అమలు కోసం పోరాటాలు చేయాలని కార్యకర్తలకు నిర్దేశం చేశారుదేశంలో మరల భాజపా ప్రభుత్వం ఏర్పడిందని నిష్ణాతులైనటువంటి నరేంద్ర మోడీ ని ప్రజలు మూడవసారి ఎన్నుకున్నారని దేశవ్యాప్తంగా ప్రజలు భాజాపాకు బ్రహ్మరథం పడ్డారని మన తెలంగాణలో కూడా అత్యధిక స్థానాలు గెలుచుకొని ముందంజలో మన పార్టీ ఉందని తెలిపారు తెలంగాణలో కూడా ప్రజలు భాజాప రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడియేనని వారు పెట్టిన హామీలకూడా బడ్జెట్లో కేటాయింపులు చేయలేదు అని అన్నారు. నిరుద్యోగ యువతని ఇంకా నిరుద్యోగులుగా ముంచే ప్రయత్నంలోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు రైతు రుణమాఫీ కొర్రీలు పెట్టి చేస్తూ రైతుమేము 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసామని సంబరాలు చేసుకోవటం ఎంత ఎంత సభవు అన్నారురైతు భరోసాను గాలికి వదిలేసారన్నారు. తక్షణమే రైతులకు రైతు భరోసా కవులు రైతులకు భరోసా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు తక్షణమే వారు అన్న ప్రకారం హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయదారులు అందరికీ పసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షులుగా తమ్మిశెట్టి కృష్ణ సంగీతం సాయి చంద్, కార్యదర్శిగా పెరిక కిరణ్, యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా చల్లా నరేష్ ,దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా వేము అశోక్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా చల్లా నరసింహారావు, దాసరి శ్రీనివాసులను ఎంపిక చేశారు...మండలంలోని మల్లారం గ్రామము నుంచి పలు కుటుంబాలు శారద సమక్షంలో భాజపా లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపద వెంకట రామారావు స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ సురేష్ జిల్లా ఎడ్యుకేషనల్ కన్వీనర్ కోటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చల్ల నాగులు, తల్లాడ ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి, జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్ జిల్లా నాయకులు దూపాటి భద్రరాజు, మండల ప్రధాన కార్యదర్శిగాద కృష్ణారావు, మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ సంగీతం సాయిచంద్, మండల కార్యదర్శి రాయల రమేష్ తొండపు మధుపెరిక కిరణ్ దళిత మోర్చా అధ్యక్షుడు గొల్లమండల నరేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వాడవల్లి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి చల్లా నరసింహారావు యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్ ప్రధాన కార్యదర్శి చల్లా నరేష్ నాయకులు ధూపాటి నరేష్ రాజు పాల్గొన్నారు.



# జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



**ఖమ్మం /తల్లాడ జులై 26 (అక్షరంన్యూస్):** జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్ళతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యానభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, కేజీబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో రూ.2000 కోట్లు కేటాయించాలి





**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు**
**- నిర్వాసితులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి**
**- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం/ తల్లాడ జులై 26 (అక్షరంన్యూస్) కామేపల్లి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన 687 కోట్లు రూపాయలు నిధులు భూసేకరణ నష్టపరిహారం కు కూడా సరిపోవని రాష్ట్ర బడ్జెట్ సవరించి రెండు వేల కోట్లకు పెంచి సత్వరమే ప్రాజెక్టు పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం కామేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గ కృష్ణ అధ్యక్షతన జరిగిన కామేపల్లి, కారేపల్లి మండలాల రైతు సదస్సులో సుదర్శన్ మాట్లాడుతూ 2005 డిసెంబర్ 31న శంకుస్థాపన చేసిన దుమ్ముగూడెం ప్రాజెక్ట్ ప్రారంభంలోనే రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ గా విడిపోయి నష్టం జరిగిందని రుద్రంకోట పోలవరం ముంపు ప్రాంతంలో ఆంధ్రాకు వెళ్లడంతో 2014లో కేసీఆర్ ప్రభుత్వం రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ విలీనం చేస్తూ సీతారామ ప్రాజెక్టుగా 2016 లో తిరిగి శంకుస్థాపన చేశారని అన్నారు . శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఖమ్మం జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు పేరు అన్యాయం జరిగిందని సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి 4:30 లక్షల ఎకరాల నూతనయకట్టుకు ఇప్పటికే సాగు అవుతున్న2 .5 లక్షల ఎకరాల సాగరాయకట్టుకు స్థిరీకరణ కోసం 2000 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ లో కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని అందుకు జిల్లా మంత్రులు ముగ్గురు ప్రయత్నం చేయాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా డిజైన్లు మారుతున్న తప్ప రైతులు జీవితాల్లో మార్పు మాత్రం రావడం లేదని కేంద్ర రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాల్లో రైతులు కేంద్రంగా ఉపన్యాసాలు ఉన్నాయి తప్ప నిధులు కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు సీతారామ ప్రాజెక్ట్ పాపకొల్లు గుట్టల దగ్గర త్రవ్వకాలు నిలుపుదలయ్యాయి దీనివలన కామేపల్లి కారేపల్లి రఘునాథపాలెం మండలాలకు సాగునీరు సమీపంలో అందే పరిస్థితి లేదని తక్షణమే ఆగిపోయిన పనులు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు భూనిర్వాసితులకు ఖమ్మం జిల్లాలో తీరని అన్యాయం జరుగుతుందని అందునా సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు 10 లక్షల 50 వేలు ఎకరాకు పరిహారం అందించే అవార్డు ప్రకటించడం చట్ట విరుద్ధమని అన్నారు రైతులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఏన్కూర్ కామేపల్లి భూనిర్వాసితులకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన 680 కోట్ల రూపాయలు భూసేకరణకు కూడా సరిపోవని మిగతా పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు కామేపల్లి కారేపల్లి మండలాల్లో సాగుభూములు అన్నిటికి అందించాలని అందుకు అవసరమైన డిజైన్ ఏర్పాటు చేయాలని రైతుల్లో ఉన్న భయాందోళన తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సొసైటీ మాజీ చైర్మన్ చిదంబర రావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరావు కాంగ్రెస్ మండల నాయకులు గోపిరెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అచ్చయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఏపూరి లాతాదేవి, పండితాపురం మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సులో రైతు సంఘం సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం కారేపల్లి మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం కార్యదర్శి వజ్జా రామారావు కామేపల్లి మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, కారేపల్లి సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర నిర్వాసిత సంఘం నాయకులు బాలాజీ, వెంకన్న మల్లంపాటి శ్రీనివాసరావు, లక్ష్మయ్య,ముళ్ళ పండగ కొండయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ప్రజలకు ఉపయోగపడని ప్రజా మరుగుదొడ్లు..





**- దేశ ప్రధాని మోడీ పథకాన్ని విస్మరిస్తున్న అధికారులు..**
**- ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని తల్లాడ అధికారులు..**

**ఖమ్మం/ తల్లాడ జులై 22 (అక్షరంన్యూస్):** స్వచ్ఛభారత్ లో భాగంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో పారిశుద్ధ్యం మెరుగు కోసం ప్రత్యేక పథకాలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రాల్లో ప్రజా మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. కానీ వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో అవి నిర్మాణాలకే పరిమితం అయ్యాయి. మలవిసర్జన నిర్మూలనకు లక్షలాది రూపాయల వ్యయంతో ప్రజా మరుగుదొడ్లను కట్టించారు. పేరుకే కట్టించి ప్రారంభించినప్పటికీ వాటిని మాత్రం వాడుకంలోకి తీసుకురావడం లేదు. తల్లాడలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఇటీవల సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు.

అవి నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు అందుబాటులోకి తీసుకురావడం లేదు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా, ప్రధాన కార్యాలయాలన్నీ ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటి తలుపులు తీయకపోవటంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే భవనాలు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# చింతకాని మండలంలో గంజాయి కలకలం...

**- ఇంటి పెరట్లో గంజాయి మొక్కలు పెంపకం..**
**- పక్క సమాచారంతో తండ్రీ కొడుకులను అదుపులో తీసుకున్న చింతకాని పోలీసులు..**
**- ఏళ్ల తరబడి గంజాయి సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు...**



**ఖమ్మం/ తల్లాడ చింతకాని జులై 26 (అక్షరంన్యూస్):** నడి ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతూ గంజాయిని సైతం సరపర చేస్తూ యువత మొత్తాన్ని గంజాయి మత్తులో దింపుతున్న ఓ ప్రభుద్ధుడు వ్యవహారం మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గురువారం వెలుగులోకి వచ్చింది పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కందిమల్ల వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు కందిమల్ల శ్రీహరి ఇద్దరూ తన నడి ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నారని వారు తెలిపారు అలా గంజాయి మొక్కలను పెంచడమే కాకుండా గంజాయిని కూడా యువకులకు సరపర చేస్తూ గంజాయి వ్యాపారం చేస్తున్నాడని అన్నారు అనేక సంవత్సరాల నుంచి గంజాయి మొక్కలనుఇంట్లో నే పెంచుతూ గంజాయి సరఫరా చేస్తున్నట్లు కం దిమల్ల వెంకటేశ్వర్లు పై ఆరోపణలు ఉండటంతో నిఘా పెట్టిన పోలీస్ యంత్రాంగం ఎట్టకేలకు పక్కా సమాచారంతో గురువారం గంజాయి నిందితులను చాక చక్యం గా పట్టుకొని స్టేషన్ కు తరలించరు ఇట్టి విషయం పై ఎస్సై షేక్ నాగుల్ మీరా నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్‌కి విప్లవ జోహార్లు ..



**ఖమ్మం/ తల్లాడ జులై 26 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం కేశపురం గ్రామంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న జులై 28న ఎస్ ఆర్ గార్డెన్లో జరిగే సంస్మరణ సభను జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా నతానేలు. వెంకటి. కుమారి. సాకేత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం/ తల్లాడ జులై 26 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని కలకోడిమ గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దిరిశాల నరసింహారావు, మరియు మాజీ సర్పంచ్ దాసు రావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, లా చేతులు మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. లబ్ధిదారులు అనంతోజ్ కృష్ణకుమారి ,ఆనంతోజ్ రాజ్యలక్ష్మి, గద్దల లక్ష్మణరావు, లకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ ప్రజలు, మల్టీపర్పస్, వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులకు ఈ నెల 30న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు**

**ఖమ్మం/ తల్లాడ జులై 26 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను కాంటాక్ట్ బేసిస్ లో భర్తీ చేయుటకు ఈ నెల 30 న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ప్రొఫెసర్లు - 9, అసోసియేట్ ప్రొఫెసర్లు - 11, అసిస్టెంట్ ప్రొఫెసర్లు - 7, మొత్తం 27 పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఇట్టి ఖాళీలను వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన ఎంపిక చేయబడతాయని, వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీలు, ఇతర వివరాలు కళాశాల వెబ్ సైట్ www.gmckhammam.gov, జిల్లా వెబ్ సైట్ https: khammam.telangana.gov.in నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీ నేతృత్వంలో ఎంపిక చేసి, నియామకపు పత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ...



**ఖమ్మం/వైరా జులై 26 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వైరాలోని బ్రాహ్మణపల్లి అగ్రహారంలో ఉన్న ఫిష రీస్ కాలనీ పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పెన్నులు పెన్సిల్లు ఎరైజర్స్ ను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా పాఠశాలలకు బుక్స్ అంగన్వాడి కేంద్రాలకు మౌలిక సదుపాయాలు బీరువాలు డ్రస్సులు అందించామని తెలిపారు. విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలకు బుక్స్ దాతలు ద్వారా అందియ్యటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ ట్రెజరర్ మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు లయన్స్ సభ్యులు తాటికొండ రాము కట్ల సురేష్ మిట్టపల్లి రాఘవరావు నరసింహారావు రామకృష్ణ వార్డు కౌన్సిలర్ పణితి ఉషారాణి రజిని తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ భాధ్యతగా చేయ్యాలి..

**- ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత**





**ఖమ్మం/ వైరా జులై 26 (అక్షరంన్యూస్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వైరా మున్సిపాలిటీలో ఇంటింటికీ చేస్తున్న మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ అదికారులు, సిబ్బంది భారంగా భావించకుండా బాధ్యతగా చేయాలని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత కోరారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ లో ఇంటింటికీ పంపిణీ చేసిన మొక్కలను మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా ఇండ్ల ముందు పడేయడం వలన చాలా మొక్కలు విరిగిపోయి పెంచడానికి పనికిరాకుండా పోయాయని, కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా ప్రజాధనం వృదా కావడంతోపాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యం మొక్కదశలోనే చనిపోతుందని అన్నారు. మొక్కలు పెంచడంతోపాటు పంచడం కూడా సామాజిక బాధ్యతగా భావించాలని, మొక్కల పంపిణీని మున్సిపాలిటీ అదికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609